జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

**నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?**
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన న్యూస్ ఈజ్ రైట్
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

సంపుటి 16 సంచిక 81 విశాఖపట్నం ఆదివారం 12 నవంబరు 2023 8 పేజీలు వెల : 5.00

పాఠకులకు ప్రకటనకర్తలకు మరియు శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు
డా. కె. శివ భాగ్యారావు, IRS-vrs
చైర్మెన్ & ఫౌండర్, స్నేహా గ్రూప్
కటికల క్రాంతి కుమార్
మనేజింగ్ డైరెక్టర్, స్నేహా గ్రూప్

# ముస్లింల సాధికారతే లక్ష్యం

## మౌలానా ఆజాద్ జయంతిలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

## ప్రజలందరికీ సీఎం వైఎస్ జగన్ దీపావళి శుభాకాంక్షలు




అమరావతి :ముస్లిముల సాధికారతే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మైనార్టీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాల్లో సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధికారత దిశలో తమ ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో పనులు చేసిందన్నారు. ఈ దిశలో రాజకీయ, ఆర్థికంగా, విద్యా రంగాల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక మార్పులు తీసుకువచ్చినట్లు చెప్పారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా చేసిన సేవలకు గుర్తుగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరువుకుంటున్నామని తెలిపారు. 2008లో రాజశేఖరరెడ్డి సిఎంగా ఉండగా నవంబరు 11ను మైనార్టీ దినోత్సవంగా ప్రకటించారని, దాన్ని కూడా జరువుకుంటున్నామని చెప్పారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత మైనార్టీలకు మంత్రి పదవులు ఇచ్చామని, ఎమ్మెల్సీలుగా నియమించామని తెలిపారు. నామినేటెడ్ పదవుల్లోనూ మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని వివరించారు. భారతదేశం ఏడు అడుగుల ఇంద్రధనస్సు అని అనేక రాష్ట్రాలు, భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు, కులాలు, అభిప్రాయాలు ఉన్నా, అందరం కలిసికట్టుగా ఉంటున్నామని తెలిపారు. అదే మనబలమని చెప్పారు. అల్పసంఖ్యాకంగా ఉన్నవారికి అండగా నిలబడటం, అన్నదమ్ముల ఆత్మీయతను పెంచడం అందరికీ బలమని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన 53 నెలల కాలంలో దేశంలో ఎప్పుడూ జరగని విధంగా, రాష్ట్రంలో ముందెన్నడూ జరగని విధంగా పాలన చేస్తున్నామని తెలిపారు. నాలుగేళ్ల కాలంలో రూ. 2.40 లక్షల కోట్లు అక్క చెల్లెమ్మల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. గతంలో పాలకులు ఇలా ఎందుకు చేయలేదో ఆలోచించాలని కోరారు. లంచాలు, వివక్ష లేని పాలన చేస్తున్నామని వివరించారు. మైనార్టీల ఖాతాల్లో రూ. 12, 375 కోట్లు వేశామని పేర్కొన్నారు. నాన్ డిబిటి పథకాల కింద ఇళ్లస్థలాలు, విద్యాకానుక, సంపూర్ణ పోషణ వంటివి కూడా కలుపుకుంటే మరో రూ. 10,800 కోట్లు, మొత్తం రూ. 23,176 కోట్లు మైనార్టీ అక్క చెల్లెమ్మల ఖాతాల్లో వేశామని పేర్కొన్నారు. పిల్లల చదువులకు అండగా ఉంటున్నామని వివరించారు. ఇంగ్లీషు మీడియం, ఆరోత రగతి నుండి ఐఎఫ్‌పి డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటుచేసి స్కూళ్లను మార్పు చేస్తున్నామని పేర్కొన్నారు. (మిగతా 3లో..)

# దేశంలో 11.5 కోట్ల పాన్ కార్డులు డీ యాక్టివ్ !




ఢిల్లీ: ఆధార్ కార్డును, పాన్ కార్డ్‌తో అనుసంధానం చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలుసార్లు కేంద్రం గడువును పొడగిస్తూ వచ్చింది. తొలుత ఉచితంగా లింక్ చేసుకునే అవకాశం కల్పించింది. అయితే ఆ గడువు ముగిసిన తర్వాత ఫైన్ చెల్లించి ఆధార్ కార్డు, పాన్ కార్డ్ లింక్ చేసుకునే సౌలభ్యం కల్పించారు. అయితే ఇప్పుడు ఆ గడువు కూడా ముగిసింది. దీంతో ఆధార్‌తో లింక్ కానీ పాన్ కార్డులు నిరుపయోగంగా మారాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం దేశ వ్యాప్తంగా మొత్తం 11.5 కోట్ల పాన్ కార్డులు డీ యాక్టివేట్ అయ్యాయి. ఆధార్‌తో లింక్ చేయని కారణంగా ఈ పాన్ కార్డులను డీ యాక్టివేట్ చేసినట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ తెలిపింది. దేశంలో మొత్తం 70.24 కోట్ల పాన్ కార్డులు ఉండగా. వీటిలో.. 57.25 కోట్ల పాన్ కార్డులు గడువు లోపు ఆధార్ కార్డుతో లింక్ అయ్యాయి. అలాగే 13 కోట్ల పాన్ కార్డులు ఆధార్‌తో లింక్ కాలేవు. అయితే కొందరికీ దీని నుంచి మినహాయింపు ఇవ్వగా ప్రస్తుతం సుమారు 11.5 కోట్ల పాన్ కార్డులను డీ యాక్టివేట్ చేశారు. కొంత మంది ఆధార్, పాన్‌ను లింక్ చేశామన్న విషయాన్ని కూడా మర్చిపోయారు. ఇలాంటి వారు తమ పాన్ కార్డ్ యాక్టివ్‌లో ఉందో లేదో తెలుసుకునే అవకాశం కల్పించారు అధికారులు. ఇంతకీ మీ పాన్ కార్డ్ యాక్టివ్‌లో ఉందో, లేదో తెలుసుకునేందుకు కొన్ని స్టెప్స్ ఫాలో అయితే చాలు. ఇందుకోసం ఇన్‌కమ్ టాక్స్ ఈ ఫైలింగ్ అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేయాల్సి ఉంటుంది. ముందుగా ఆదాయపన్ను శాఖ ఈ ఫైలింగ్ అధికారిక వెబ్ సైట్ లోకి వెళ్లాలి. అనంతరం హెూం పేజీలో లెఫ్ట్ సైడ్‌లో లింక్ ఆధార్ స్టేటస్ అనే ఆప్షన్ కనిపిస్తుంది. అనంతరం ఆ ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. తర్వాత మీ పాన్ నెంబర్, ఆధార్ నెంబర్‌లను ఎంటర్ చేయాలి. తర్వాత వ్యూ లింక్ ఆధార్ స్టేటస్‌పై క్లిక్ చేయాలి. వెంటనే మీ పాన్, ఆధార్ కార్డ్ లింక్ అయ్యిందో లేదో డిస్‌ప్లే అవుతుంది. ఒకవేళ లింక్ కాకపోతే మీ పాన్ డీ యాక్టివేట్ అయ్యిందని అర్థం.

## జమ్ముకాశ్మీర్‌లో మరోసారి ఎన్ఐఎ సోదాలు ..



శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్ పోలీస్ ప్రత్యేక విభాగం, స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎస్ఐఎ) శనివారం రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దాడులు చేపట్టింది. ఉగ్రవాదం, వేర్పాటు వాదానికి టెర్రర్ ఫండింగ్ కేసుకు సంబంధించిన రూ. 85 కోట్ల మనీలాండరింగ్ కేసులో దాడులు జరిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. శ్రీనగర్, పుల్వామా, అనంతనాగ్ జిల్లాల్లోని 10 ప్రాంతాల్లో సోదాలు చేసినట్లు ఎస్ఐఎ అధికార ప్రతినిధి తెలిపారు. మొబైల్ పరికరాలు, ల్యాప్‌టాప్‌లు, సిమ్‌కార్డులు, పాస్‌పోర్ట్‌లు, చెక్కులు, పాస్‌బుక్‌లు, క్రెడిట్ మరియు డెబిట్ కార్డులు వంటి పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. శ్రీనగర్‌లోని రెండు ప్రదేశాలలో, పుల్వామాలోని ఏడు చోటల, అనంతనాగ్‌లో నవంబర్ 8న ఎస్ఐఎ దాడులు జరిపిన సంగతి తెలిసిందే.

## ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ ఏర్పాటుచేసిన టీడీపీ - జనసేన



హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో కలిసి వెళ్లాలని తెలుగుదేశం -జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ నిర్ణయించారు.. అందులో భాగంగా ఉమ్మడి కార్యాచరణ రూపొందిస్తున్నారు.. ఇప్పటికే టీడీపీ-జనసేన సమన్వయ కమిటీలు రెండు సార్లు సమావేశం అయ్యాయి.. ఉమ్మడిగా పూర్తిస్థాయి మేనిఫెస్టో రూపకల్పనే ప్రధాన అజెండా రెండో సమావేశం జరిగింది.. ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోగా.. ఇప్పుడు టీడీపీ - జనసేన జేఏసీ ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు చేశారు. మొత్తం ఆరుగురు సభ్యులతో టీడీపీ - జనసేన జేఏసీ ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు అయ్యింది.. ఈ కమిటీలో టిడిపి నుంచి యనమల రామకఅష్ణుడు, అశోక్ బాబు, పట్టాభిలకి చోటు దక్కగా.. జనసేన పార్టీ నుంచి వర ప్రసాద్, ముత్తా శశిధర్, శరత్‌ను ఎంపిక చేశారు.. ఇక, ఈ నెల 13వ తేదీన ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పనపై టీడీపీ -జనసేన జేఏసీ మేనిఫెస్టో కమిటీ సమావేశం కానుంది.. కాగా, టీడీపీ - జనసేన జేఏసీ రెండో సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.. ఇక నుంచి ప్రతి 15 రోజులకోసారి జేఏసీ సమావేశాలు నిర్వహించుకోవాలని నిర్ణయానికి వచ్చారు.. వచ్చే జేఏసీ సమావేశం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించాలని జేఏసీ నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.. ఈ నెల 14,15,16 తేదీల్లో నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశాలు జరుగుతాయని టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

దీపావళి సందర్భంగా నేడు
ప్రజాపాలన కార్యాలయము సెలవు
కావున సోమవారం సంచిక వెలువడదు
పునఃదర్శనం మంగళవారం
-ఎడిటర్

# దారి తప్పుతున్న టెక్నాలజీ..



టెక్నాలజీ దారి తప్పుతోంది. ఏఐ ఉపయోగించుకొని ఫేక్ వీడియోలు చేస్తూ పరువులు తీస్తున్నారు.. పెరిగిన ఏఐ సాంకేతిక వినియోగంతో ఈజీగా మారి, ఇంటర్నెట్‌ను ముంచెత్తుతున్న ఈ డీప్ ఫేక్‌లపై మళ్ళీ చర్చ రేగింది. వ్యక్తిగత స్వేచ్ఛ, గోప్యత, గౌరవం మొదలు జాతీయ భద్రత దాకా అన్నిటికీ ముప్పుగా మారుతున్న ఈ సాంకేతికతకు ప్రభుత్వం ముకుతాడు వేయాల్సిన అవసరాన్ని తెరపైకి తెచ్చింది. లిఫ్టులో అడుగిడుతున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సరైన ఓ బ్రిటిష్ ఇండియన్ మహిళ వీడియోను తీసుకొని, ఆమె ముఖం బదులు ప్రముఖ సినీ నటి రష్మికా మందన్న ముఖాన్ని తగిలించిన డీప్ ఫేక్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, వివాదం రేపింది. అది మరిచిపోక ముందే నటి కత్రినా కైఫ్ పైనా ఇలాగే మరో నకిలీ వీడియో బయటకొచ్చింది రకరకాల సాంకేతిక విధానాల ద్వారా బొమ్మలు, వీడియోలు, ఆడియోల్లో ఒక మనిషి స్థానంలో మరో మనిషి రూపాన్నీ, గొంతునూ అచ్చు గుద్దినట్టు ప్రతిసృష్టించి, డిజిటల్‌గా తిమ్మినిబమ్మిని చేయడమనే 'డీప్ ఫేక్' ఇప్పుడు ప్రపంచమంతటినీ పట్టిపీడిస్తున్న చీడ. నిజానికి, ఫోటో షాపింగ్ ద్వారా బొమ్మలు మార్చే పద్ధతి చాలా కాలంగా ఉన్నదే. కానీ, శక్తిమంతమైన మెషిన్ లెర్నింగ్, కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఇట్టే బురిడీ కొట్టించేలా వీడియోలు, ఆడియోలు చేయడం డీప్ ఫేక్‌ను పదునైన అస్త్రంగా మార్చేశాయి. అసలు ఏదో, నకిలీ ఏదో కనిపెట్టేందుకు పలు పద్ధతులు లేకపోలేదు. అయితే, అసలు సంగతి వివరించేలోగా సోషల్ మీడియా పుణ్యమా అని నకిలీ సమాచారం క్షణాల్లో లోకాన్ని చుట్టేస్తోంది. చివరకు నాసిరకం డీప్‌ఫేక్‌లు సైతం జనం మనసులో అనుమానాలు రేపి, అసలు సిసలు సమాచారాన్ని వెనక్కి నెట్టేస్తున్నాయి. వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. పోనుపోనూ సాంకేతికత పదును తేరి, అందరికీ అందుబాటులోకి వస్తే, డీప్‌ఫేక్‌లు నైను తేలతాయి. అప్పుడిక అసలు, నకిలీలలో తేడాలు పసిగట్టడం ఇంకా కష్టం. కంపెనీలు, రాజకీయ పార్టీలు, నేతలు తమకంటూ సొంత ఇమేజ్ సృష్టించుకోవడానికీ, పెంచుకోవడానికీ, చివరకు ప్రత్యర్థులపై బురదచల్లడానికి ఫేక్ న్యూస్‌ను ఆసరాగా చేసుకుంటున్న తీరు చూస్తున్నాం.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS
SNEHA CLUB
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 9.25% | 9.75 % |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above
SPS
సంవత్సరానికి 11.00% వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి
ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైన డా॥ కె.కెఆర్ గౌతమ్ విద్యార్థి



గుడివాడ : ఈ నెలలో జరిగిన 35వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్ డిస్టిక్ స్కేటింగ్ చాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో డా॥ కె.కె ఆర్ గౌతమ్ విద్యార్థి జి.శ్రీమంత్ జాతీయస్థాయి రోలర్ హాకి క్యాడిట్ టిమ్ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడతూ డిశంబర్ 10వ తేది నుండి 14వ తేది వరకు ఛండీఘర్ జరిగే 61వ నేషనల్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో ఎంపికైన శ్రీమంత్ పాల్గొటారన్నారు. అనంతరం శ్రీమంత్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పలువురు అభినందించారు.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ.**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 11 (ప్రజా పాలన ప్రతినిధి.)ఈ దీపాల పండుగ మనందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు.వెలుగుల పండుగ దీపావళి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు,రాష్ట్ర ప్రజలకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల జీవితాల్లో ఈ దీపావళి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.జగన్ రెడ్డి అరాచక పాలనలోని చీకట్లను పోగొట్టి చల్లని వెలుగులు నింపే చంద్రబాబు పాలన రాబోతోంది అని ఆకాంక్షించారు.నరకాసుర వధతో జనమంతా సంబరాలు చేసుకుంటే..నేడు జగనాసురవధ జరిపి ప్రజాపాలన సాకారం చేసుకుందాం..జీవితాల్లో వెలుగులు నింపుకుందాం అని డా.చదలవాడ తెలిపారు.

## పల్లె పల్లె లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న తోట



ప్రజాపాలనబిప్రతినిధి కొవ్వూరు:తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గము ,ఈ రోజు తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామంలో "వై ఏపీ నీడ్స్ జగనన్న" కార్యక్రమం సర్పంచ్ ఎల్లిన శివరామకృష్ణ,ఉప సర్పంచ్ దమయంతి అధ్వర్యంలో గడప గడపకు వెళ్లి ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలంటే,కులాలకు మతాలకు పార్టీలు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి ఈ దేశంలో లేరు అని అందుకే ముఖ్యమంత్రిగా జగనన్న కావాలని ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తాళ్లపూడి మండలం అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరావు,వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు తోట రామకృష్ణ, పెద్దేవం ప్రెసిడెంట్ వెంకటరావు, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు నామ ప్రకాశం, మండల క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు పసలపూడి రాజశేఖర్ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు..

## భారీగా అక్రమ మద్యం స్వాధీనం



నూజివీడు, ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు నియోజకవర్గం పరిధిలోని చాట్రాయి మండలం కృష్ణారావు పాలెం గ్రామంలో ఉన్న అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ వద్ద శనివారం నిర్వహించిన తనిఖీలలో భారీగా అక్రమ మద్యం సీజ్ చేసినట్లు స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ కృష్ణ ధనరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా భారీ స్థాయిలో మద్యం తరలిస్తున్నారని సమాచారంతో దాడులు నిర్వహించినట్లు చెప్పారు. ఈ దాడులలో పామర్తి గోపాలకృష్ణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని, అతని వద్దనుండి 100 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారించగా అక్రమంగా నిలువ ఉంచిన తెలంగాణ రాష్ట్రం మరియు యానం లకు చెందిన 97 ఫుల్ బాటిల్స్, 706 క్వార్టర్ బాటిల్స్ మొత్తంగా 803 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పామర్తి గోపాలకృష్ణ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. ఎన్నికలవేళ రాష్ట్రాల సరిహద్దులలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంతటి వారైనా అక్రమ మద్యం కలిగి ఉన్నా, విక్రయించినా, సరఫరా చేసినా కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని సూచించారు. ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశం మేరకు జిల్లా స్పెషల్ ఎంఫర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పి ఎన్ సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో ఈ దాడులను నిర్వహించినట్లు చెప్పారు. దాడులలో ఎస్ ఈ బి ఇనస్పెక్టర్ గోపాలకృష్ణ, ఎస్సై అల్లూరయ్య, హెడ్ కానిస్టేబుల్ కే వివి సత్యనారాయణ, కానిస్టేబుల్ శ్రీనివాస్, సింగ్ లతో కలసి దాడులు నిర్వహించినట్లు వివరించారు. నిందితుడిని కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

## అమ్మ కృషితోనే ఉన్నత స్థాయికి ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు: ఎమ్మెల్సీ అరుణ్ కుమార్





చందర్లపాడు నవంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి గ్రా మంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ల మాతృమూర్తి కస్తాల మరియమ్మ 10 వ వర్ధంతిని శనివారం ఘనంగా ని ర్వహించారు. ముందుగా ఆమె సమాధి వద్ద కుటుం బ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు , శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆమె ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చదువు ఎంతో అవసర మన్నారు. తాము కష్టపడి చదువుకున్నందునే నేడు వైద్యునిగా, ప్రజాప్రతినిధులుగా మీ ముందు ఉన్నా మని తెలిపారు. మా జీవితానికొక ఒక అర్థం, పరమార్థం చూపి తమ ఉన్నత స్థితికి అహర్నిశలు కృషి చేసి న మా అమ్మను ఎప్పటికీ మరువలేమని చెప్పారు. ఆ మె ఆకాంక్ష మీరకే రాజకీయాల్లోకి వచ్చామని భవిష్య త్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారుగ్రామస్తులకు, మహిళలకు నూతన వస్త్రాల పంపిణీ చేశారుకస్తాల మరియమ్మ గారి జ్ఞాపకార్థం సుమారు 450 మంది స్థానిక గ్రామస్తులు, మహిళ లకు ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శశికళ, సుజినీ కుమారి, వైయస్ఆర్ కాంగ్రెస్ పా ర్టీనాయకు లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## అమరుల స్ఫూర్తితో నియంతృత్వ పాలనుకు వ్యతిరేకంగా పోరాడుదాం: కర్నాకుల పిలుపు




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.అమరవీరుల సంస్మరణ మాసోత్సావాలలో భాగంగా జనశక్తి రాష్ట్ర నాయకురాలు కామ్రేడ్ రంగవల్లి అక్క 24 వ వర్థంతిని పురస్కరించుకొని జగ్గంపేట నియోజకవర్గ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కమిటీ ఆద్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ జరిగింది.ముందుగా ట్రావెలర్స్ బంగ్లా నుండి పంచాయతీ ఆఫీస్ వరకు భారి ప్రదర్శన చేస్తూ అమరులకు జోహార్లు అర్పిస్తూ భూమి, బుక్తి పోరాటలు వర్దిల్లాలి అంటూ నినదించారు.అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్ అధ్యక్షత సభ నిర్వహించారు.ముందుగా సభలో అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ దేశంలో ప్రజల్ని సామ్రాజ్యవాద,కార్పొరేట్ సంస్థలు, భూస్వామ్య వర్గాల దోపిడీ నుండి విముక్తి చేయడానికి సాయుంగా పోరాడి అమరులైన విప్లవ కారుల ఆశయాల మార్గమే దేశ విముక్తికి మార్గమని ఆయన అన్నారు.మోది ప్రభుత్వం ఆదాని,అంబాని కార్పొరేట్ అదిపతులు లక్షల కోట్ల ప్రజల సంపదను దేశ ఆస్తులు దోపిడి చేస్తుంటే రక్షణ కల్పిస్తున్నారని,రాష్ట్రంలో జగన్,చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ మోది విధానలను ఏమాత్రం విమర్శించకుండా రాష్ట్ర ప్రజలను విభజిస్తూ,విద్వేషాలు కల్పిస్తున్నారని ఆయన విమర్శించారు.ప్రశ్నించే ప్రజా స్వామిక వాదులపై అక్రమ చట్టాలను మోపి అణిచివేస్తున్నారని విమర్శించారు.జగ్గంపేట మండలంలో మిగులు భూములు,దేవాదాయ, భూదానం భూములు మొత్తం పెత్తందార్ల చేతిలోనే ఉన్నాయని ఆ భూములకు నేటి ప్రభుత్వం హక్కులు కల్పించడం సిగ్గు చేటుగా ఆయన అభివర్ణించారు. కావునా ప్రధానంగా యువత ప్రజా వ్యతిరేక విదానలపై అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండా దుర్గా రావు,జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు,%ూ×ఖీఖ% జిల్లా అధ్యక్షుడు కె,అంజిబాబు,%ూాఔ% స్త్రీ విముక్తి జిల్లా కన్వీనర్ మంగక్క ,%ాణూఖ(ఎ%) నాయకులు కె.సతీష్, శ్రీకాంత్, %ూా=జూ% నాయకులు మడికి సత్యం,సత్తిబాబు, సురేష్, డాన్ శ్రీను, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల కతీతంగా సంక్షేమం

రాజుపాలెం : ప్రజాపాలన ప్రతినిధి: గతానికి భిన్నంగా, రాజకీయాలకతీతంగా, అర్హతే ప్రామాణికంగా , పారదర్శకంగా సంక్షేమ పథకాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ పుస్తకాన్ని ఆయన లబ్దారులకు అందించారు. గత నాలుగేళ్లుగా అందిన సంక్షేమ పథకాల వివరాలను



లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అమ్మా... అమ్మ ఒడి అందిందా.? చేయూత నగదు మీ ఖాతాలో జమ అవుతుందా? ఆసరా వస్తుందా..? ఈ ప్రభుత్వంలో మీకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ లబ్ధి అందిందని మీరు నమ్మితే ముఖ్యమంత్రికి అండగా నిలవాలని ఆయన కోరారు. వాలంటీర్ల పనితీరుపై అడిగి తెలుసుకుంటున్నారు. దేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు సాహసించని రీతిలో సంక్షేమ, పరిపాలన సంస్కరణలను అందించిన ఘనత జగన్మోహన్ అడిగే దక్కుతుందన్నారు. నియోజకవర్గ ,మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు గృహ సారథులు, వాలంటీర్లు, పాల్గొనడంతో సందడి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహసారథులు తదితరులు ఉన్నారు.

## మందు గుండు సామాగ్రికి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి: ఎస్సై నరసింహమూర్తి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 11 :పర్యావరణ పరిరక్షణ లో భాగంగా దీపావళి బాణసంచి పండగను అందరూ జాగ్రత్తగా జరుపుకోవాలని, దీపావళి సంబరాలకు ఏర్పాటు చేస్తున్న మందు సామాగ్రి దుకాణదారులు నిబంధనలు పాటించి అమ్మకాలు జరపాలని ఆనందపురం లా అండ్ ఆర్డర్ ఎస్సై నరసింహమూర్తి పేర్కొన్నారుఆనందపురం బీపీ కల్లాల రోడ్లో ఏర్పాటుచేసిన 6 దుకాణాలు నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ఆదివారం సాయంత్రం 6:00 లోపు అమ్మకాలను ఆపు చేయాలని దుకాణాల వద్ద మంచినీరు, ఇసుక బస్తాలు, సేఫ్టీ మెటీరియల్ అందరూ తప్పకుండా ఉండేటట్లు చూసుకోవాలన్నారు టపాకాయలు వెలిగించేటప్పుడు అందరూ కూడా కాటన్ దుస్తులు ధరించాలని ,చిన్న పిల్లలను దూరంగా ఉంచి దీపావళి జరపాలని అలాగే ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అనుమతులు వర్తిస్తాయని తదుపరి విక్రయాలు ఉంటే కేసులు నమోదు చేస్తామని, క్రాకర్ షాపులు పరిధి సమీపంలో ఉన్న గృహస్థులకు ఆదివారం ఆరు గంటల తర్వాతే మందు గుండు ఉండని ముందుగా నోటీసులు జారీచేసామని ఆనందపురం సబ్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి

## సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్



నూజివీడు, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏలూరు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. నూజివీడు పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో డివిజనల్ స్థాయి సమీక్షా సామావేశం డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ నిర్వహించి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నెల 17వ తేదీన పలు సంక్షేమ అభివృద్ధి, కార్యక్రమాలలో పాల్గొనడానికి జిల్లాకు రానున్న సందర్భంగా పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ కార్యదరులు, విస్తరణ అధికారులతో ముందస్తు సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. హెలిప్యాడ్, ఎం.ఐ.జి లేఔట్, వాహనాలు పార్కింగ్ ప్రాంతాలలో ముఖ్యంగా హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభ ప్రాంగణం రోడ్డు మార్గంలో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు జరగాలని సిబ్బందిని ఆదేశించారు. నూజివీడు పట్టణ పరిసర ప్రాంతాలలో 14 గ్రామ పంచాయతీలను గుర్తించడం జరిగిందని ఈ ప్రాంతాలలో డ్రైనేజీ క్లీనింగ్, మలతీయన్ పిచికారీ, లోతట్టు ప్రాంతాలు శుభ్రం చేయడం, త్రాగునీరు ట్యాంకులు క్లీనింగ్, ఫాగింగ్ యంత్రాలతో దోమల నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడానికి 450 మంది కార్మికుల సేవలను, 200 మంది పంచాయతీ కార్మికులను వినియోగించునున్నామని విస్తరణ అధికారుల ఆధ్వర్యంలో జరుగు పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను డివిజనల్ పంచాయతీ అధికారులు పర్యవేక్షణ చేయనున్నారని, విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని సమావేశంలో డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, డివిజనల్ పంచాయతీ అధికారి సుందరి, తదితరులు పాల్గొన్నారు.

## శీతాకాల సమావేశాల్లో 3 బిల్లులే ప్రధానం



న్యూఢిల్లీ, నవంబర్ 11, ప్రజాపాలన ప్రతినిధి: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 4 నుంచి 22వ తేదీ వరకూ జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. 19 రోజుల్లో 15 సార్లు సమావేశాలు జరుగుతాయని షెడ్యూల్ విడుదల చేశారు. ఈ మేరకు అధికారికంగా ట్వీట్ చేశారు. "2023 పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. డిసెంబర్ 4 నుంచి 22వ తేదీ వరకూ నిర్వహించాలని నిర్ణయించుకున్నాం. 19 రోజుల్లో 15 సిట్టింగ్స్ జరుగుతాయి. ఈ అమృత కాల్‌లో భాగంగా జరుగుతున్న సమావేశాలు ఫలవంతంగా సాగుతాయని ఆశిస్తున్నాను. కీలకమైన అంశాలపై చర్చ జరగాలని కోరుకుంటున్నాను"ప్రస్తుతానికి 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల హడావుడి కొనసాగుతోంది. అన్ని పార్టీలూ గ్రౌండ్‌లో చాలా యాక్టివ్‌గా కనిపిస్తున్నాయి. డిసెంబర్ 3వ తేదీన అన్ని రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. ఆ మరుసటి రోజే పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమవనున్నాయి. ఈ సమావేశాల్లో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఇండియన్ పీనల్ కోడ్ తో పాటు క్రిమినల్ ప్రోసీజర్ కోడ్, ఎవిడెన్స్ యాక్ట్ బిల్లులు ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తోంది. ఇటీవలే స్టాండింగ్ కమిటీ వీటిపై ఓ రిపోర్ట్ తయారు చేసింది. సాధారణంగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఏటా నవంబర్ మూడో వారంలో ప్రారంభమవుతాయి. డిసెంబర్ 25 లోగా ముగిసిపోతాయి. కానీ ఈ సారి ఈ సంప్రదాయాన్ని మార్చేసింది కేంద్రం. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికల జరగనున్నాయి. ఆలోగానే కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌ని ప్రవేశపెట్టాలని చూస్తోంది. అయితే..ఈ మూడు బిల్లులతో పాటు మరో కీలకమైన బిల్‌నీ ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్స్ నియామకాలకు సంబంధించిన బిల్ తీసుకొస్తారని సమాచారం

## ముస్లింల సాధికారతే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ద్విభాషా పుస్తకాలు తీసుకొచ్చామని పేర్కొన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మైనార్టీస్ కాంపొనెంట్ పథకం ద్వారా సబ్‌ప్లాను తీసుకొచ్చామని పేర్కొన్నారు. విజయవాడ నుండే హజ్ యాత్రను ప్రారంభించామని చెప్పారు. ప్రయాణ ఖర్చు రూ.14 కోట్లు ఎక్కువ అవుతుందంటే అది కూడా ఇచ్చామన్నారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల రక్షణ కోసం జిఓ 60 జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా తదితరులు పాల్గన్నారు.

ప్రజలందరికీ సీఎం వైఎస్ జగన్ దీపావళి శుభాకాంక్షలు

దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. 'దీపావళి అంటేనే కాంతి-వెలుగు. చీకటిపై వెలుగు..చెడుపై మంచి.. అజ్ఞానంపై జ్ఞానం..దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ. దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని కోరుకుంటున్నా' అని సీఎం జగన్ ఆకాంక్షించారు.

## జగన్, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన నగరాల సంఘం నేతలు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో చిట్టినగర్ శ్రీ నగరాల సీతారామస్వామి దేవస్థానం కళ్యాణ మండపం నందు విలేకరుల సమావేశం అనంతరం చిట్టినగర్ సెంటర్ సీఎం జగన్మోహన్ రెడ్డికి పాలాభిషేకం చేసిన నగరాల కులస్తులు కార్యక్రమాలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయవాడ నగరం మేయర్ రాయడం భాగ్యలక్ష్మి నరేంద్ర దంపతులు నగరాల కులాన్ని బీసీ–డి గా గతం లో ఆంధ్రప్రదేశ్ లో కేవలం నాలుగు జిల్లాలకే పరిమితమై ఉన్న నగరాల కులాన్ని బీసీ–డి ఆంధ్రప్రదేశ్ అంతటా వర్తిస్తూ అధికారిక జిఓ విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి కి. పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి. మాట్లాడుతూ గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నగరాలను బీసీ–డి గా 6 జిల్లాలకు గుర్తించారని నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న నగరాలను బీసీడీగా గుర్తిస్తూ జీవో జారీ చేయడం చాలా ఆనందంగా ఉందని ..అలాగే వెనుకబడిన నగరాల కులంలో ఈరోజు నుంచి ప్రభుత్వ పథకాలు గాని అన్నిటికీ అర్హత సాధించే దిశగా ప్రభుత్వం గుర్తించడం చాలా ఆనందదాయకంగా ఉందని తెలిపారు... విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ 51వ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ మాట్లాడుతూ నగరాల కులాన్ని బీసీడీగా ఆంధ్రప్రదేశ్ అంతట గుర్తించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి అదే విధంగా మాకు అన్ని విధాల సహకరించి నగరాల కులాన్ని ఆంధ్రప్రదేశ్ లో అన్ని జిల్లాలకు బిసిడిగా గుర్తించే విధంగా శాసనసభలో ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. అనంతరం దివంగతముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి పాలాభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నగరాల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు.. నగరాల సీతారామస్వామి అమ్మవార్ల దేవస్థానం కమిటీ సభ్యులు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల సంఘం.. శ్రీ నగరాల సంఘం ఆంధ్రప్రదేశ్ ..రాష్ట్ర నగరాల యువజన సంఘం. కృష్ణాజిల్లా నగరాల సంఘం.. అర్బన్ నగరాల సంఘం.. నగరాల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు.. మరియు నగరాల కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## దారి తప్పుతున్న టెక్నాలజీ..

(మొదటి పేజీ తరువాయి)



ఫలితంగా, అవి జనం మానసిక స్థితిపై ముద్ర వేసి, వారు తీసుకొనే నిర్ణయాలను ప్రభావితం చేయడమూ జరుగుతోంది. సమాచారం కోసం ఆన్‌లైన్‌పై అధికంగా ఆధారపడడం, సామాన్యుల్లో సైతం ఇంటర్నెట్ వినియోగం పెరిగాక వచ్చిన కొత్త తలనొప్పులివి. బాట్లు, ట్రోల్స్, ప్రభావం చూపే ప్రచారాలు... ఇలా పేర్లు ఏమైనా, అన్నిటి పనీ ఒకటే! ఆన్‌లైన్‌లో తమకు కావాల్సినట్టు కథనాలు వండివార్చడమే! మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్స్ వగైరా ఆధునిక సాంకేతికతల పుణ్యమా అని త్వరలోనే పూర్తిగా ఏఐ సృష్టించిన వార్తా కథనాలు, పాడ్ కాస్ట్‌లు, డీప్ ఫేక్ చిత్రాలు, వీడియోలతో కూడిన డిజిటల్ ప్రపంచాన్ని మనం పంచుకోవాల్సిన పరిస్థితి. మనం ఊహించలేనంత స్థాయిలో, వేగంతో ఇవన్నీ డిజిటల్ ప్రపంచాన్ని ముంచెత్తనున్నాయి. ఓ అధ్యయనం ప్రకారం 2018 నాటికి కనిపెట్టిన డీప్‌ఫేక్‌లు 10 వేల లోపే! ఇవాళ ఆన్‌లైన్‌లో వాటి సంఖ్య లక్షల్లోకి చేరింది. పైగా, డీప్‌ఫేక్ వీడియోల్లో 98 శాతం ఆడవారిపై చేసినవే. బాధిత ప్రపంచ దేశాల్లో 6వ స్థానం మనదే! ఆ మాటకొస్తే, 2020లోనే అజ్ఞాత సేవగా సాగిన 'డీప్ న్యూడ్' గురించి పరిశోధకులు బయటపెట్టారు. ఒక వ్యక్తి ఫోటోలను వారి అంగీకారంతో సంబంధం లేకుండా, క్రమం తప్పక అందించడం ద్వారా నకిలీ నగ్నచిత్రాలను సృష్టించే ఆ సర్వీస్‌పై రచ్చ రేగింది. పలు పాశ్చాత్య దేశాల్లో అరెస్టులు, దర్యాప్తులు, చట్టాల్లో మార్పులు జరిగాయి. కాలంతో పాటు సాంకేతికత మారి, జనజీవితంపై దాడి చేస్తున్న సమయంలో మన ప్రభుత్వాలు అవసరమైన కట్టుదిట్టాలు, చట్టాలు చేయకపోవడం సమస్య. ఫిర్యాదు చేసిన 24 గంటల్లో సోషల్ మీడియా సంస్థలు సదరు మార్ఫింగ్ కంటెంట్‌ను తొలగించాలన్న రూలు ఇప్పటికే ఉంది. కానీ, డీప్ ఫేక్‌లను ముందే అరికట్టే చర్యలు అవసరం. అమెరికా లాంటి చోట్ల అరకొర చట్టాలతోనైనా ఆపే ప్రయత్నం జరుగుతోంది. ప్రధానంగా మహిళలపై సాగుతున్న ఈ హేయమైన దాడిని అడ్డుకుంటే అది సభ్య సమాజానికే అవమానం.

# పండుగల సీజన్ సందర్బంగా సకాలంలో రైళ్లను నడిపేందుకు ప్రత్యేక దృష్టి సారించిన దక్షిణ మధ్య రైల్వే

హైదరాబాద్: దీపావళి/ఛత్ పూజా సీజన్‌లో, రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం మరియు ప్రయాణీకుల అదనపు రద్దీని అధిగమించడానికి దక్షిణ మధ్య రైల్వే సాధారణ, రోజువారీ ఎక్స్‌ప్రెస్ మరియు ప్యాసింజర్ రైళ్లతో పాటు ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. రైలు ప్రయాణీకుల ప్రయోజనం కోసం జోన్‌లోనే కాకుండా జోన్ వెలుపలి గమ్యస్థానాలకు కూడా ప్రత్యేక రైళ్లు నడపబడుతున్నాయి. భారతీయ రైల్వేలలో, సాధారణ రైళ్లకు అదనంగా పండుగ ప్రత్యేక రైళ్లలో సుమారు 26 లక్షల అదనపు బెర్త్‌లతో ప్రయాణికులకు కల్పిచడం జరిగింది . .పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఈ సమయంలో రైళ్లను సకాలంలో నడిపేందుకు దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ కాలంలో రైళ్లు సమయానికి గమ్యస్థానం చేరుకునేలా అన్ని స్థాయిలలో – స్టేషన్, డివిజన్లు మరియు జోన్‌లలో రైళ్ల యొక్క నిరంతర పర్యవేక్షణ జరుగుతోంది. రైళ్లు ప్రారంభమయ్యే అన్ని ప్రధాన యార్డులలో, నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేయడం , రైళ్లను సకాలంలో ప్రారంభించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. రైళ్లను సమయానికి నడపడానికి అన్ని డివిజన్లలో విభాగాల మధ్య నిరంతరం సమన్వయం జరుగుతుంది. ఈ రద్దీ సీజన్‌లో తమ రైళ్ల సమయపాలన పాటించేలా చూసేందుకు ఇంటర్–జోనల్ రైళ్లకు ఇదే విధమైన శ్రద్ధ వహిస్తున్నారు ప్రయాణీకుల ప్రయాణ అవసరాలను తీర్చడానికి, దక్షిణ మధ్య రైల్వే మాదిరిగానే, దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న అన్ని జోనల్ రైల్వేలు ప్రత్యేక ట్రిప్పులను నడపడానికి సన్నద్ధమయ్యాయి. ఈ ప్రత్యేక రైళ్ల ద్వారా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ వంటి వివిధ రాష్ట్రాల నుంచి కనెక్టివిటీని నిర్ధారిస్తున్నారు. ఈ ప్రత్యేక రైళ్లు అన్ని ప్రధాన స్టేషన్లలో స్టాపేజ్ సౌకర్యాన్ని అందిస్తాయి, ఇవి ఆయా మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు కూడా ప్రయోజనం చేకూరుస్తాయి ప్రయాణీకుల అదనపు రద్దీకి సంబంధించి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని మరియు రైళ్లను సమయానుకూలంగా నడిపేందుకు సకాలంలో చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీఅరుణ్ కుమార్ జైన్ గారు డివిజనల్ రైల్వే మేనేజర్లు మరియు డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ హెడ్‌లను ఆదేశించారు. స్టేషన్లలో రద్దీని పర్యవేక్షించాలని , తద్వారా ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానం చేరుకునేలా రైళ్ల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

## టపాకాయల దుకాణదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: సూళ్ళూరుపేట సీఐ ఎం. మధుబాబు




సూళ్ళూరుపేట ప్రజాపాలన ప్రతినిధి : దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ అనుమతి పొందిన క్రాకర్స్ స్టాల్స్ ఏర్పాటు చేసిన నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలు పాటించాలని లేనట్లయితే చర్యలు తప్పవని సూళ్ళూరుపేట సీఐ ఎం.మధుబాబు అన్నారు. శనివారం సూళ్ళూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన దీపావళి క్రాకర్స్ దుకాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాదారులతో మాట్లాడుతూ ప్రతి దుకాణం ముందు ఇసుక బకెట్ లు, వాటర్ డ్రమ్ము , ఫైర్ సేఫ్టీ సిలిండర్ ఉండాలని అన్నారు. దుకాణాలకు మధ్య దూరం పాటించాలన్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణ ప్రజలు తమ ఇంటివద్ద తగిన జాగ్రత్తలు పాటిస్తూ టపాసులు కాల్చాలని, పిల్లలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో మాత్రమే టపాకాయలు కాల్చిన తీసుకోవాలని కోరారు. చీకటి నుండి వెలుగుకి అజ్ఞానం నుండి జ్ఞానానికి ఓటమి నుండి గెలుపుకి గమనంలో వెలుగులు పంచే చిరు దివ్వెల కాంతులు మీ జీవితాన్ని నిరంతరం ప్రసరించాలని కోరుకుంటూ... సీఐ. ఎం మధుబాబు, ఎస్సై వి. బ్రహ్మనాయుడు పట్టణ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతి.. ఆపస్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక శాసనసభ్యులు ద్వారా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలనే కార్యక్రమంలో భాగంగా సిపియస్ కు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన %ఊా% జీవో 116 ను ఉపసంహరించుకొని పాత పెన్షన్ మాత్రమే అమలు చేయాలని ,3,4,5 తరగతులను ఉన్నత పాఠశాల లో విలీనం చేయడం వలన కలుగుతున్న ఇబ్బందులుకు కారణమవుతున్న,ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన జీవో 117 ను రద్దు చేయాలని, సంవత్సరాల కొలది పెండింగ్ లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని మొదలగు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం సహకారం అందిచాలని కోరుతూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) బాధ్యులు స్థానిక ఎమ్మెల్యేలను కలిసి వారికి వినతిపత్రం అందజేసి కోరడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి యస్ బాలాజీ లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో డిసెంబర్ నెల మొదటి వారంలో ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయి లో చేస్తామని వారు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దుష్ట శిక్షణ, శిష్ఠ రక్షణకు ప్రతీక దీపావళి



రాజంపేట ప్రజాపాలన ప్రతినిధి : దుష్ట శిక్షణ శిష్ఠ రక్షణకు ప్రతీకగా దీపావళి నిలిస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ అకేపాటి అమర్ నాథ్ రెడ్డి అన్నారు. జ్ఞానానికి, ఆనందానికి , వికాసానికి, విజయాలకు ప్రతిరూపం దీపావళి అని పేర్కొన్నారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తిల శోభావాళి అని, ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఈ దీపావళి అని ఆయన తెలిపారు. దీపావళి అంటే దీపాల వరుస ఈ దీపావళి ఆంధ్రప్రదేశ్ కు విజయాల వరుస కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ సకల శుభాలు, శాంతి సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలు అందాలని,ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని , అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞానపు వెలుగులు, ఆనంద దివ్వెలు వెలగాలని ఆయన ఆకాంక్షించారు. మన జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ అకేపాటి అమర్ నాథ్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## దుర్గమ్మను దర్శించుకున్న కర్ణాటక రాష్ట డిప్యూటీ సిఎం డి కె శివకుమార్



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి: కర్ణాటక రాష్ట్ర డిప్యూటీ సిఎం డి కె శివకుమార్ శ్రీ అమ్మవారి దర్శనార్థము ఆలయమునకు విచ్చేయగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఆలయ చైర్మన్ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం మరియు చిత్రపటం వీరికి అందజేశారు.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



కనిగిరి : ప్రజాపాలన ప్రతినిధి :కనిగిరి నియోజకవర్గం మరియు పరిసర ప్రాంత ప్రజలకు, సోదర సోదరీమణులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండగలలో ప్రధానంగా దీపావళి పండుగకు ప్రాధాన్యత ఉందని చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆ సందర్భంగా టపాసులు, బాణసంచా కాలుస్తారు. అమావాస్య, ఆదివారం నరక చతుర్దశి, దీపావళి పండగ చేసుకోవడం శుభ పరిణామని దీపావళి రోజున లక్ష్మీ పూజ చేయడం వలన ఇంటిళ్లపాదికి సిరులు సిద్ధిస్తాయని, భక్తిశ్రద్ధలతో ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని దారపనేని ఆకాంక్షించారు. టపాసులు,బాణసంచా కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు పెద్దలు శ్రద్ధతో గమనించాలని దారపనేని కోరారు.

## ఘనంగా టిప్పు సుల్తానా జయంతి వేడుకలు



హిందూపురం:ప్రజాపాలన ప్రతినిధి : టిప్పుసుల్తాన్ జయంతి సందర్భంగా హిందూపురం రూరల్ మండలంలోని కిరికెర పంచాయతీ బసవనపల్లి నందు మైనారిటీ సోదరులు అబ్బీబ్,ముత్తువలి అజీమ్ ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి శనివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆమెతో పాటు నాగభూషణ్ రెడ్డి,సర్పంచ్ భర్త మూర్తి, బసవనపల్లి సుధాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి,గోపాల్ రెడ్డి,సుభాన్, ఇబ్రహీం,దావుద్ అల్తాఫ్, కరీం,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 12, నవంబరు 2023

# ఎవరు దేశభక్తులు, ఎవరు ద్రోహులు?

ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో వున్న ప్రభుత్వం 'వికాస్' అనే మాట తరచూ మాట్లాడుతూ వుంది. అది అణగారిన వర్గాల రక్త మాంసాల్ని, మైనారిటీల అస్థి పంజరాల్ని కార్పొరేట్ శక్తులకు నైవేద్యం పెడుతూ దేశాన్ని ప్రగతి మార్గంలో నడిపిస్తోంది? దేశంలోని ప్రతి సగటు మనిషి గుండె మీద చేయి వేసుకొని తమకు తిండి, బట్టా దొరుకుతున్నాయా? అని తమ పిల్లలకు సరైన చదువు చెప్పించగలుగుతున్నాయా? అని ప్రశ్నించుకోవాల్సిన సమయం వచ్చింది. ఈ దేశ ప్రజలకు ఆరోగ్య సదుపాయం, రవాణా సౌకర్యాలు సరిగా అందుతున్నాయా? యువతకు ఉపాధి లభిస్తోందా? రైతులు సంతోషంగా వ్యవసాయం చేయగలుగుతున్నారా? అని ఆలోచించుకోవాల్సిన సమయం వచ్చింది. దేశ ప్రజల్ని మతాల ప్రాతిపదికన, కులాల ప్రాతిపదికన, ఆర్థిక స్తోమత ప్రాతిపదికన విభజించి పాలిస్తూ 'దేశ్ కా వికాస్' ఎలా తేగలుగుతున్నారో ప్రత్యక్షంగా చూస్తూనే వున్నాం. బ్రిటీష్ వాడు విభజించి పాలించాడంటే అర్థం చేసుకోవచ్చు. వాడు విదేశీయుడు. ఇప్పుడు మరి వీరికేమయ్యింది? అందరం ఈ దేశ వాసులమే కదా? మరి, ఈ దేశ ప్రజలకు ఏమైందీ? స్వాతంత్ర్యానంతరం దేశంలో విద్యావంతుల సంఖ్య గణనీయంగా పెరిగింది కదా? వారు చదివిన చదువులు ఎందుకు వారిలో వివేకం పెంచలేకపోతున్నాయి? కుటుంబ బాధ్యతలే నిర్వహించుకోలేని సన్యాసుల చేతికి అధికార పగ్గాలు ఎలా ఇస్తున్నారు? ఎందుకు ఇస్తున్నారూ? కమాన్, మమ్మల్ని దోచుకోండి! కమాన్, మమ్మల్ని అణగదొక్కండిబీ కమాన్ మా బతుకుల్ని దుర్భరం చేయండి అని అసమర్థులకు ఎందుకు లైసెన్స్ ఇస్తున్నారూ? ప్రభుత్వాధినేతలు చెప్పే అబద్ధాల 'భాషణ్'లలో మిత్రోఁఉ.. ఏమిటీ? అంత తీపిదనం వుందా? మీ తెలివి తేటల్ని, శక్తిని వాళ్ళు ఆవు మూత్రంతో శుద్ధి చేస్తుంటే అంత మజా వస్తోందా? తినిపించే ఆవు పేడ అంత రుచిగా వుందా? ఏమిటీ కారణం? ఎందుకు దేశ పరిస్థితి పడిపోయిన రూపాయి విలువ లాగా హంగర్ ఇండెక్స్‌లో చివరికి చేరిన స్థానం లాగా ఈ దేశ ప్రజల విజ్ఞత ఎందుకు పడిపోతూ వుంది? జ్ఞానేంద్రియాలన్నింటినీ మూసి పెట్టుకొని ఎందుకు ఈ దేశ ప్రజలు అజ్ఞానానికి, మూర్ఖత్వానికి పట్టం కడుతున్నారు? ఆలోచించుకోవాల్సిన సమయం వచ్చింది. దేశభక్తుడు షహీద్ భగత్ సింగ్ ఎందుకు గుర్తుకు రావడం లేదూ? ఈ దేశాన్ని రక్షించుకోవడానికి రక్తం చిందించిన అమర వీరులైన దేశభక్తులెవరూ ఎందుకు గుర్తుకు రావడం లేదూ? ఎందుకు దేశ ద్రోహులను, మోసగాళ్ళను గద్దె నెక్కిస్తున్నారూ? మనం ఒక హిందూ, ఒక ముస్లిం, ఒక క్రైస్తవుడిగా పుట్టడమన్నది యాదృచ్ఛికం. ఎవరు, ఎక్కడ, ఏ ప్రాంతంలో పుట్టాలన్నది ఎవరి ఆధీనంలోనూ వుండదు కదా? ఏది ఏమైనా, అందరం ఈ దేశ వాసులం. భారతీయులం. అంతకన్నా ముఖ్యం అందరం మనుషులం! తేడా లెందుకూ? విభజన లెందుకూ? కుట్ర పూరితంగా విభజనలు ప్రోత్సహించే వారి ఆట కట్టించాలి కదా? అబద్ధాలు చెపుతూ పుకార్లు ప్రచారం చేసే వారి భరతం పట్టాలి కదా? కరోనా కష్టకాలంలో లక్షల మంది వలస కార్మికులకు కనీసం రైలు, బస్సు సౌకర్యం కల్పించలేని ప్రభుత్వ అసమర్థత ఎందుకు కనిపించడం లేదూ? లక్షల కోట్లు బ్యాంకు దోపిళ్ళు చేసిన వారిని మాత్రం భద్రంగా దేశం దాటిస్తారా? అదేనా ఈ దేశ చౌకీదారు చేయాల్సిన పని? అధిక సంఖ్యాకులైన సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపలేని 'ప్రజా సేవకులు' మనకు అవసరమా? ఈ దేశంలోని యువతరాన్ని సంబోధిస్తూ దేశభక్తుడు షహీద్ భగత్ సింగ్ చెప్పిన మాటలు ఇలా వున్నాయి. "భారత రిపబ్లిక్‌లోని యువతీ యువకులారా! సిపాయిలారా? విశ్రాంతిగా, నిరర్థకంగా నిలబడకండి. అడుగులో అడుగు వేస్తూ కార్యోన్ముఖులుకండి. తీవ్రమైన ఆకలి, పేదరికం మీకు సవాలు విసురుతోంది! దాన్ని తిప్పి కొట్టాల్సి వుంది. మీరొక మంచి మిషన్ (ధ్యేయం)లో నిమగ్నమై వున్నారు. దేశం అన్ని వైపులా, అన్ని మూలల్లో విప్లవ జ్వాలలు అంటుకుంటున్నాయి. ప్రజల్ని సమాయత్తం చేయండి. మీ ధ్యేయం వినిపిస్తున్న బిగుల్ ధ్వని (యుద్ధభేరి) వినండి. విని కదలండి. ఇలాగే నిశ్చేష్టులై నిస్సారంగా జీవితం గడపకండి" భగత్ సింగ్ ఆయన కాలంలో చెప్పిన మాటలు ఈ కాలానికి కూడా పనికొస్తాయి. అందువల్ల ఆయన కన్న కలల్ని నిజం చేయాల్సిన బాధ్యత ఈ తరం యువతీ యువకుల మీద వుంది. వారంతా తీవ్రంగా ఆలోచించాలి. లేవాలి. లేచి, కార్యాచారణకు పూనుకోవాలి. లేకపోతే ఇంకా ఇంకా నష్టం జరిగిపోతుంది. ఆ తర్వాత పశ్చాత్తాపంలో కుమిలిపోయినా లాభం వుండదు. హిట్లర్ పరిపాలనా కాలంలో ఫాసిజాన్ని వ్యతిరేకించే ఒక కార్యకర్త, కవి పాస్టర్ నిమోలర్ ఒక కవిత రాశాడు. అది తెలుగులోకి తెస్తే ఇలా వుంటుంది. మొదట వాళ్ళు కమ్యూనిస్టుల కోసం వచ్చారు. అప్పుడు నేనేం మాట్లాడలేదు కారణం. నేను కమ్యూనిస్టుని కాదు కాబట్టి! తర్వాత వాళ్ళు ట్రేడ్ యూనియన్ వారి కోసం వచ్చారు. అయినా నేనేం మాట్లాడలేదు కారణం. నేను ట్రేడ్ యూనియన్‌లో లేను కాబట్టి! ఆ తర్వాత వాళ్ళు యూదుల కోసం వచ్చారు. అప్పుడూ నేనేం మాట్లాడలేదు కారణం, నేను యూదుణ్ణి కాదు కాబట్టి! వాళ్ళు మళ్ళీ నా కోసం వచ్చారు అంతే అప్పటికి, నా గురించి మాట్లాడే వాళ్ళే మిగల్లేదు. జరుగుతున్న అన్యాయాల సెగ మనకు తగలడం లేదు కదా అని తమాషా చూస్తూ వుంటే, ఆ తర్వాత మన గురించి గొంతెత్తే వారే వుండరు. సంఘ్ పరివార్, బిజెపిలు కలిసి ఆ హిట్లర్ పథకాన్ని ఇక్కడ ఈ దేశంలో అమలు చేయాలని అనుకొంటున్నప్పుడు దేశ ప్రజలు ఏం చేయాలి? అన్యాయాల మీద, అబద్ధాల మీద, అరాచకాల మీద, అజ్ఞానం మీద, మూర?త్వం మీద, పుకార్ల మీద,కుట్రల మీద మనుషుల విభజన మీద తీవ్రంగా విరుచుకు పడాలికదా? ఓర్చుకొని, నోరు మూసుకుంటే అది మరింత వినాశనానికే దారి తీస్తుంది. మానవ జాతి అంతా ఒక్కటే అయినప్పుడు, ఈదేశ వాసుల్లోనే కొందరు మన వారు, కొందరు పరాయి వారు ఎలా అవుతారు? మన అన్నాతమ్ముళ్ళు, అక్కాచెల్లెళ్ళు ఉత్త పుణ్యానికి చనిపోతూ వుంటే, విభజించి పాలిస్తున్న ఈ పాలకులు గొప్ప పాలన అందిస్తున్నారని మనమిక్కడ వేడుకలు చేసుకుందామా? దేశభక్తులు షహీద్ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురూలు 20 మార్చి 1931న పంజాబ్ గవర్నర్‌కు ఒక లేఖ పంపించారు. అందులోని సారాంశం ఇలా వుంది. " మేం చెప్పదల్చుకున్నదేమంటే, ఇక్కడ యుద్ధం ప్రారంభం కానే అయ్యింది. శ్రామికుల శ్రమ శక్తిని అన్యాయంగా దోచుకొని బలిసిపోతున్న కార్పొరేట్లకు వ్యతిరేకంగా ఈ యుద్ధం కొనసాగుతుంది. దోచుకునే కార్పొరేట్లు బ్రిటీష్ వారైనా, స్వదేశీయులైనా మాకు ఒక్కటే వాళ్ళంతా ఒక్కటై సామాన్యుల నడ్డి విరుస్తున్నారు. జీవితాలు దుర్భరం చేస్తున్నారు. అందుకే చెపుతున్నాం. దోపిడీని, అణచివేతను ఇక ఎంత మాత్రమూ సహించం. రక్తం తాగేవాడు స్వదేశీయుడైతే నేమిటీ? విదేశీయుడైతేనేమిటి? మాకు అందరూ శత్రువులే!" ఆనాడు ఆ దేశభక్తులు వెలిబుచ్చిన ఆవేదనను ఇప్పుడు ఈ దేశ ప్రజలందరూ మళ్ళీ వెలిబుచ్చాల్సిన అవసరం వచ్చింది. కారణం ఇప్పుడు సమకాలీనంలో కూడా ఇదే పరిస్థితి వుంది. "ఒకప్పుడు జర్మనీలో జరిగినట్టుగానే ఇక్కడ భారత దేశంలో బిజెపి ప్రభుత్వం అసలు సమస్యల నుండి దృష్టి మరల్చడానికి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ వుంది" అని అన్నారు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షులైన జస్టిస్ మార్కండేయ కట్జూ.

# శ్రామికుల చేతుల నుండే చరిత్ర పుట్టింది

భారతదేశ చరిత్రను హిందూ పునరుద్ధరణ వాదంతో, సంప్రదాయ చరిత్ర పేరుతో హిందూ పౌరాణిక పాత్రలనే కాక హిందూ సంప్రదాయ రాజకీయవాదుల గాథలు కూడా తిరిగి చేర్చాలనే ప్రయత్నంలో మొగలాయి చక్రవర్తుల మీద ద్వేషం కూడా అణగారిన ప్రజల చరిత్రను అణచివేయడమే లక్ష్యంగా వుంది. నిజానికి బి.జె.పి. అధికారంలోకి వచ్చిన తరువాత చరిత్ర పాఠాలు మార్చాలనే పెద్ద ప్రయత్నం జరుగుతూనే వుంది. ముఖ్యంగా సబాల్టన్ స్టడీస్‌లో మహాత్మాపూలే, అంబేడ్కర్ భావజాలాల మీద ఆర్.ఎస్.ఎస్., బి.జె.పి. గొడ్డలివేటు వేయాలనే ప్రయత్నం చేస్తుంది. ముఖ్యంగా అంబేడ్కర్, శూద్రులెవరు?, అస్పృశ్యలెవరు? అనే గ్రంథంలో భారతదేశ చరిత్ర ఇప్పటికే బ్రాహ్మణ వాదంతో కూడుకొని వుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన హిందూ ప్రజల మనస్తత్వాన్ని ఇలా విశ్లేషించారు. హిందూ ప్రజలు ఎలా ప్రతిస్పందిస్తారో ఊహించడం ఆసక్తికరంగా వుండవచ్చు. ఈనాటి హిందువులు అయిదు నిర్ధిష్ట వర్గాలకు చెందుతారు. ఒక వర్గం హిందువులున్నారు. వాళ్లు సనాతనులు, హైందవ సాంఘిక వ్యవస్థలో ఏదైనా దోషం వున్నదంటే వాళ్లు ఒప్పుకోరు. దాన్ని సంస్కరించాలని అంటే వాళ్ల దృష్టిలో అది పరమ దైవ దూషణ. ఆర్య సమాజికులనే మరో వర్గం హిందువులున్నారు. వాళ్లు వేదాల్ని మాత్రమే విశ్వసిస్తారు. ఆర్య సమాజికులు సనాతన హిందువులతో ఒక్క విషయంలో విభేదిస్తారు. అదేమిటంటే వేదాల్లో లేని దానినల్లా వాళ్లు తిరస్కరిస్తారు. వేదాలకు తిరిగి రమ్మనమనేది వారి సువార్త. ఇక మూడో వర్గం హిందువులున్నారు. వాళ్లు హిందూ సాంఘిక వ్యవస్థ యావత్తూ తప్పేనని ఒప్పుకొంటారు, కాని దాని మీద దాడి చేయాల్సిన అవసరం లేదు పొమ్మంటారు. దానికి వాళ్లిచ్చే వివరణ ఏమంటే హిందూ సాంఘిక వ్యవస్థను చట్టం ఎలానూ గుర్తించలేదు. అది మృత వ్యవస్థ కాకపోవచ్చు గాని మృతి చెందుతున్న వ్యవస్థ అని. ఇకపోతే భారతదేశ చరిత్ర ఎక్కువగా పాలకవర్గాల, బ్రాహ్మణుల మీద ఆధారపడి నడిచింది. నిజానికి భారతదేశానికి మూల శక్తులు అతిశూద్రులు. 1946లో డా॥బి.ఆర్.అంబేద్కర్ శూద్రులు ఎవరు? అనే సిద్ధాంత గ్రంథంలో భారతదేశంలో అత్యంత బృహత్తర సమూహంగా వున్న శూద్రుల గురించి చెప్పేవరకు కూడా అసలు శూద్రులు ఎవరో కూడా చరిత్రకారులకు తెలియకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. భారతదేశ చరిత్ర అంత కూడా శిథిలమైన గోడల మీద నిర్మించబడింది. వర్ణ వ్యవస్థ సమాధుల మీద దీని కట్టడాలు జరిగేవి. భారతదేశ పాలకులకు చారిత్రక స్పృహలేదు. కారణం వారు పాలకులే గాని చరిత్ర నిర్మాతలు కాదు. భారతదేశ చరిత్ర ఎప్పుడైతే సంస్కృత భాష మీద ఎక్కువ ఆధారపడిందో అది అట్టడుగు వర్గాల ప్రజలకు వ్యతిరేకమైన పదజాలాన్ని ఆసరాగా తీసుకోవలసి వచ్చింది. భారతదేశ చరిత్ర పదజాలంలోని నిర్మాణం కూడా భారతీయ శ్రామికులకు, అస్పృశ్యులకు వ్యతిరేకంగా వుంది. అందుకనే భారతదేశ చరిత్ర బ్రాహ్మణ వాదంతో నిండిపోయింది. భారతదేశ చరిత్రలో ఏ భాగాన్ని కదిలించినా మనం అత్యంత లోతుగా సత్యనిష్టతో కూడిన వివేకంతో చూడవలసి వుంటుంది. ఎందుకంటే భారతదేశ చరిత్రలో మధ్య మధ్యలో లింకులు తెగుతున్నాయి అన్నాడు అంబేడ్కర్. వాటిని పూరించడానికి అంబేడ్కర్ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి నూత్న చరిత్ర రచన చేసారు. వారి చరిత్రను తమ చరిత్రగా మార్చుకొన్నారు. కొన్ని మూల జాతులను వారు రాక్షసులన్నారు. కొందరిని దేవతలన్నారు. చివరికి వారి స్వర్గలోకాన్ని కూడా వీరితోనే నిర్మించారు. కన్యలను దేవ వేశ్యలుగా మార్చారు. వారిష్టమొచ్చినట్లు కథనాలు, కల్పితగాథలు, ఊహా చిత్రాలు గీశారు కాని మూల వాసుల మూల ప్రకృతులను మాత్రం దెబ్బతీయలేకపోయారు. భారతదేశ చరిత్రలో యక్షులకు, గంధర్వులకు గొప్ప ప్రాధాన్యత వుంది.



వారి మీద వచ్చిన కల్పిత కథలను ప్రక్కనబెట్టి వాస్తవాంశాల్లోకి మరి ముఖ్యంగా చారిత్రక పరికరాల ఆధారంగా మనం చూస్తే ఆ తరువాత డెవలప్ అయిన జైన, బౌద్ధ, హిందూ శిల్ప కృతలన్ని కూడా గాంధార, యక్షశిల ప్రభావంతోనే వచ్చాయి. చరిత్ర మొత్తం మూలవాసుల మేధస్సు నుంచి, మునివేళ్ళ నుంచి రూపొందింది. ఈ చరిత్రను మొత్తం కూడా సాంస్క్రిటైజ్ చేసారని ఎం.ఎన్.శ్రీనివాస్ గారు కూడా నివేదించారు. నిజానికి హిందూ రాజులు, ముస్లింరాజులు బౌద్ధాన్ని నాశనం చేసారని అంబేద్కర్ చెప్పారు. ముస్లిం రాజుల ప్రభావం హిందూ రాజుల మీద వుంది. హిందూ రాజుల ప్రభావం ముస్లీం రాజుల మీద ఉంది. నిజానికి హిందూ రాజులు మొగలాయిలకు వెంటపడి పిల్లల్ని ఇచ్చారు. ఒకరకంగా హిందూరాజులు, ముస్లిం రాజులు అస్పృశ్యుల్ని అణగద్రొక్కారు. ఆ రోజుల్లో భక్తి కవులు ఒక్కరే. భక్తి కవులే అస్పృశ్యుల గురించి గానం చేసారు. కబీరు, చక్రథర్, నానక్, మీరాబాయి, సంత్ రవిదాస్, వేమన వంటివారు అస్పృశ్యతకు వ్యతిరేకంగా ధ్వజమెత్తారు. నిజానికి హిందూ ముస్లిం రాజులు మూలవాసులనే కాదు స్త్రీలను కూడా అణగద్రొక్కారని అశ్వఘోషుడు వివరించాడు. చరిత్రకు ఉపకరించే అనేక పరికరాలు స్త్రీలు రూపొందించారు. స్త్రీల స్థానం బ్రాహ్మణవాద రచయితలు చరిత్రలో బాగా తగ్గించారు. నిజానికి చరిత్రలో స్త్రీ ప్రాధాన్యత ఒక రాజుకు భార్యగా, అంతఃపురరహితంగానే చూశారు. పంజరంలో చిలకలానే భావించారు. ఎన్నో నిర్భంధాల మధ్యలో కూడా స్త్రీలు చిత్రలేఖనము, సంగీతం, నృత్యం వంటి కళలను అంతర్గతంగా అభ్యసించారు. కానీ ఇవన్నీ కూడా పురుషునికి ఆనందింపజేయుటకే అనే భావన తీసుకువచ్చారు. నిజానికి మూలవాసుల స్త్రీలు తమ గుంపు నృత్యాలలో పురుషులను పక్కనబెట్టారు. ఇప్పటికీ లంబాడీల స్త్రీల నృత్యం చూస్తే అందులో పురుషులుండరు. వారు అద్దాల పావడాలు ధరించి నింగిని కిందకు దించుతారు. చేతికేసుకున్న కడియాలు, కాళ్ళకేసుకున్న గజ్జెల పట్టాలు, కంఠానికి ధరించిన గంటల గొలుసులు, పావడాలపై వున్న చిరు గజ్జెలతో, లంబాడీ స్త్రీలు నడుస్తుంటే సుదూరం నుండి కూడా ఆమె ఉనికి మనకు తెలుస్తుంది. ముఖ్యంగా ఏ గిరిజన స్త్రీ కూడా పాము కరిచి చనిపోలేదు. ఎందుకంటే ఈ గజ్జెల మోతకు పాములు వెళ్ళిపోతాయి. హంసలు నృత్యం చేస్తాయి. నిజానికి మూలవాసులు నదీ స్నానాలు, తటాకస్నానాలు చేస్తారు. ఆ సందర్భంలో కూడా మువ్వల సవ్వడికి జలచరాలు ప్రక్కకు వెళతాయి. సుదూర ప్రాంతాలు తలమీద కుండలు పెట్టుకుని నీళ్ళు మోయడం వల్ల వారి వెన్నుపూస బలంగా వుంటుంది. నడుం సన్నబడుతుంది. జఘన ప్రాంతం విస్తృతం అవుతుంది. అందుకే వారు మైదానంలో నడవగలుగుతారు. కొండలు ఎక్కగలుగుతారు, అటవీప్రదేశాలలో తిరుగగలుగుతారు. ఎండా, వాన, మంచు, వెన్నెల, చీకటి అన్ని కూడా సమపాళ్ళలో వారు అనుభవిస్తారు. గిరిజన స్త్రీలు గుంపు స్నానాల్లో పాటలు పాడతారు. ఈతలు వేస్తారు. శరీరంలో ప్రతి కణం కదిలించటం ద్వారా మెడకు రక్తప్రసరణ జరిగి ఏ సందర్భంలో కూడా వారు డిప్రెషన్‌కు గురికారు. ఆత్మస్థైర్యం, ఆత్మగౌరవం వారి కన్నుల్లో వెల్లి విరుస్తుంది. సూర్యరశ్మిలో వాళ్ళు ఎక్కువ కాలం ఉండడం వల్ల ఎముకల శక్తి బలపడుతుంది. కట్టెలు కొట్టగలుగుతారు. కట్టెలు మోయగలుగుతారు. చెరువుల్లో చేపలు పట్టగలుగుతారు. వాటిని చిన్న చిన్న చిదుగుల్లో వేసి కాలిన చేప వారు వేళ్ళతో వలుచుకు తింటారు. అందువల్ల వారి ముఖం మేను నిగనిగలాడుతుంది. మైపూతలు పూయక్కర్లేదు. అందువల్ల సహజ సౌందర్య విభాసితులు అవుతారు. వారి కళ్ళు మెరుస్తాయి. అంతఃపురంలో వుండే కాంతలు, బంగారము, బంగారపు తీగలతో చేసిన వస్త్రాలు ధరించినా వారి కన్నుల్లో కాంతి వుండదు. నిజానికి మూలవాసులు చరిత్రకు పునాదులు. ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా అణగ ద్రొక్కబడిన జాతులు పునరుజ్జీవింప చేస్తున్నాయి. ఈ క్రమంలో 2020 నాటి జాతీయ విద్యా విధానంలో భాగంగా సాంఘిక శాస్త్రాల్లో మార్పులు చేర్పులు సూచించడం కోసం రిటైర్డ్ చరిత్ర ప్రొఫెసర్ అయిన సీఐ ఐజాక్ సారధ్యంలో ఓ ఉన్నత స్థాయి కమిటీని 2022లో ఎన్.సి.ఇ.ఆర్.టి నియమించింది. పాఠ్యప్రణాళికలో భాగంగా పిల్లలకు బోధించే అన్ని సబ్జెక్టుల్లోనూ 'భారతీయ విజ్ఞాన వ్యవస్థ' (ఐకేఎస్)ను ప్రవేశపెట్టాలని కూడా ఈ కమిటీ సిఫార్సు చేసింది. 'ప్రాచీన చరిత్ర' బదులు 'సంప్రదాయ చరిత్రన' పెట్టాలనే ప్రతిపాదనకు తనదైన సమర్ధనను వినిపించింది. ప్రస్తుత పాఠ్య పుస్తకాల్లో మన వైఫల్యాలనే పేర్కొన్నారనీ, మొఘలాయిలు, సుల్తానులపై మన విజయాలను చెప్పలేదనీ, కాబట్టి యుద్ధాలలో 'హిందూ విజయాలపై' దృష్టి పెడుతూ పాఠ్యపుస్తకాలు మార్చాలనీ ఐజాక్ బృందపు వాదన. నిజానికి హిందూ, ముస్లిం రాజులిద్దరూ అరాచక పాలన చేసేవారే. నిజానికి హిందూ చరిత్ర, సంస్కృతి అంతా మూలవాసుల నుంచి దొంగిలించిందే.

- ఇకపోతే నిజానికి మూలవాసులు జంతువుల్ని, మొక్కల్నీ పరిశీలించి చంద్రమానమాసాన్ని సృష్టించారు.
- మూలవాసులే ఖగోళ శాస్త్రాన్ని, భీజగణితాన్ని, సంఖ్యాశాస్త్రాన్ని సృష్టించారు.
- బ్రాహ్మణులు వీటన్నింటిని దొంగిలించి తమ శాస్త్రాలుగా అభివృద్ధి చేసుకొని తావే వీటికి సృష్టికర్తలుగా చెప్పుకున్నారు.
- మూలవాసులు తెల్లవారు జామునే లేచి, ఖగోళ గ్రహాలను, నక్షత్రాలను పరిశీలిస్తారు. వాళ్ళు ఫలానా కాలంలో వర్షాలు కురుస్తాయని నిక్కచ్చిగా చెప్పగలరు.
- సూర్యుణ్ణి, చంద్రుణ్ణి వాటి గతుల్నీ మూలవాసులు పరిశీలించి రూపొందించిన మౌఖిక జ్ఞానాన్ని దొంగిలించి, కొన్ని అభూత కల్పనలు వాటికి జోడించి వాటికి జ్యోతిష్య శాస్త్రమని, విగ్రహ శాస్త్రమని, భౌష్యవాణి అని పేర్లు పెట్టి వీటన్నిటిని వాళ్ళే కనిపెట్టినట్టు సంస్కృత భాషలో లిఖించి, ఆ శాస్త్రాన్ని వారి గుప్పెట్లో పెట్టుకొన్నారు. శూద్రుల, అతిశూద్రుల మీద పెత్తనం కొనసాగించడాన్ని తిరుగులేని అధికారాన్ని గుప్తుల కాలంలో బ్రాహ్మణులు పొందారు.
- అదే సమయంలో బౌద్ధకాలంలో స్వేచ్ఛ అనుభవించిన స్త్రీని పూర్తిగా అణగద్రొక్కే ప్రయత్నాన్ని మనుస్మృతి ద్వారా బ్రాహ్మణులు స్వయత్తం చేశారు.

నిజానికి అంబేడ్కర్, మహాత్మాఫూలేలు నిజమైన చరిత్రకారులు వాళ్ళు బౌద్ధ సంస్కృతీ చరిత్ర వారసులు. నిజానికి ముస్లిం చరిత్రకారులు ఇప్పుడు మాకు అన్యాయం జరిగిందని మాట్లాడుతున్నారు. హిందూవాద చరిత్రకారులు మా పాలకులను నిర్లక్ష్యం చేసారని మాట్లాడుతున్నారు. వాస్తవ చరిత్ర రూపకర్తలు హిందూ పాలకులు కాదు, ముస్లిం పాలకులు కాదు మూలవాసులే, ఈ మూల వాసుల కథని సబాల్టన్ స్టడీస్ అన్నారు. హిందూవాద చరిత్ర పునరుద్ధారకులు వాళ్లు పూర్తిగా ముస్లింలకు వ్యతిరేకులు కాదు. ఈ ఇరువురు కూడా మూలవాసుల చరిత్రకు వ్యతిరేకులు. దళితులు, బహుజనులు, స్త్రీలు తమ చరిత్రను తావే నిర్మించుకోవాల్సిన చారిత్రక సందర్భం ఇది. చారిత్రక స్పృహ కాలక్రమంలో మారవచ్చు. గత రెండు శతాబ్ధాలుగా పరిచితమైన నమూనాలో లేక ప్రాచీన గ్రీసు, చైనా నుంచి అప్పు తెచ్చుకున్న నమూనాలకు చరిత్ర రచన పూర్తిగ కట్టుబడినట్టు చరిత్రకారులు భావించవచ్చు. కానీ అంతకన్నా ముఖ్యమైనదైనా, నిర్లక్ష్యం చేసిన అంశం చారిత్రక స్పృహ కోసం అన్వేషణ. అది సాహిత్య రూపంలో ఎంత స్పష్టంగా, తక్షణమే గుర్తించదగినట్టుగా వున్నా దానిని విస్మరించడం. దీనికి బహుశ అంతస్థాపనమైన చరిత్రగా చెప్పదగిన రూపాల నుంచి చారిత్రక స్పృహను వెలికితీయడానికి దానికి విరుద్ధమైన అంతర్గతంగా వున్న స్పృహను వెలికి తేగల బహిర్గత చరిత్రకు మధ్య తేడాను గమనించడం అవసరం ఉంది. చరిత్రను ఉత్పత్తి శక్తులే నిర్మిస్తాయి. చరిత్రకు శ్రమ జీవులే మూలశక్తులు. పాలకవర్గాలు ఈ రోజు వస్తారు, రేపు పోతారు కానీ శ్రమ జీవుల మేథో సంపన్నత, హృదయ ఔన్నత్యం కళాత్మక జీవనం చరిత్రను నిరంతరం రాస్తూనే వుంటాయి. పాలకులు ఎప్పుడూ ఓడిపోతానే వుంటారు. ప్రజలు ఎప్పుడూ గెలుస్తారు ప్రజలే చరిత్ర నిర్మాతలు.

**డాక్టర్ కత్తి పద్మారావు.**

# మౌలానా అబుల్ కాలాంను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలి: మున్సిపల్ కమిషనర్



గుడివాడ : జనాబ్ మౌలానా అబుల్ కలామ్ అజాద్ చేసిన సేవలు ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జనబ్ మౌలానా అబుల్ కాలాం అజాద్ జయంతిని పురస్కరించుకొని మునిసిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బేసిక్ పబ్లిక్ స్కూల్ అధ్వర్యంలో

మదర్సా యాకోబియా స్కూల్, బేసిక్ ఫౌండేషన్ సంయుక్త అధ్వర్యంలో నేషనల్ ఎడ్యుకేషన్‌డేను, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అలీ, సిపియం నాయకులు ఆర్‌సిపి రెడ్డిలు పాల్గొని విద్యార్థులకు పలు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో తాజుద్దీన్, రహీం, తాహిర్ భాష, షేక్ ఇస్మాయేల్, తదితరులు పాల్గొన్నారు.

మానవత అధ్వర్యంలో

మానవత అధ్వర్యంలో స్థానిక వేణుగోపాల దేవస్థానంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా అధ్యక్షులు పొట్లూరి వీరశేషగిరిరావు, జిల్లా కార్యదర్శి సీతాల ప్రసాద్, కోశాధికారి వడ్డీ రాజేశ్వరరావు, గుడివాడ అధ్యక్షులు దండమూడి జయలక్ష్మి , వైస్ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, సభ్యులు చంద్రశేఖర్, కోన రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.డి.ఎఫ్.రాష్ట్రఅధ్యక్షులు మాదిగాని గురునాథంకు బ్రహ్మరథం పట్టిన బహుజనులు

### జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



చీరాల, నవంబర్ 11, ప్రజాపాలన : బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో, రాష్ట్ర అభివృద్ధి కోసం, సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్య మంత్రి జగన్ కు మద్దతుగా దీక్షలు చేపడుతూ, బహుజనుల గౌరవాన్ని పెంచిన, ఎస్.డి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు, బహుజన పరిరక్షణ సమితి నేత మాదిగాని గురునాథంకు బహుజనులు బ్రహ్మరధం పట్టారు.తెనాలిలో జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కిరీట ధారణ చేసి, శాలువా కప్పి అత్యంత ఘనంగా సన్మానించారు. సామ్రాట్ హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో, ముఖ్య అతిథి సోషల్ డెమొక్ర టిక్ రాష్ట్ర అధ్యక్షులు, బహుజన పరిరక్షణ సమితి ఉద్యమ నేత మాదిగాని గురునాథంను, విశిష్ట అతిధిగా హాజరైన తెనాలి నియోజకవర్గ శాసన సభ్యులు శివకుమార్, ఆయా రంగాల ప్రముఖులు ఘనంగా సన్మానించారు.ఉద్యమ నేత గురునాథం, ఎమ్మెల్యే శివకుమార్ ల ను, సంయుక్తంగా నిర్వాహకులు ఘనంగా, మర్యాద పూర్వకంగా సన్మానించారు. ఉద్యమనేత మాదిగాని గురునాథం, ఎమ్మెల్యే శివకుమార్ లు, మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పాలన గురించి,సామాజిక సాధికారత గురించి స్పష్టంగా ప్రజలకు వివరించా రు. పలువురు వక్తలు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ, చరిత్రలో నిలిచిపోయేలా,1140 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టి కొనసాగిస్తుండడం,ప్రజలకు మంచి జరగాలనే ఆలోచనతో, సంక్షేమ పాలన అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి, అండ గా మాదిగాని గురునాథం ఉద్యమించటం,బహుజనుల ఔన్నత్యాన్ని చాటేలా,అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించేలా,మరో చరిత్రకు శ్రీకారం చుట్టిందని, మాదిగాని గురునాథం పై ప్రశంసల జల్లు కురిపించారు. కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ ప్రముఖులు దేవానందం, లింకన్, పోషణ, ఆయా రంగాల ప్రముఖులు, జై భీమ్ ఫౌండేషన్ నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో బహుజనులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 11 (ప్రజా పాలన ప్రతినిధి.): ఏ ఎం రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల అధినేత శ్రీమతి అట్లూరి శాంతి జన్మదినం సందర్భంగా రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి అట్లూరి శాంతి హాజరై రక్తదాన శిబిరం ను ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానం అని, రక్తం సకాలం లో అందక చాలా మంది ప్రాణాలను కోల్పోతున్నారని, కాబట్టి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, ఒకరు రక్తదానం చేయడం ద్వారా ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చు అని, ముఖ్యంగా మా( %ూ.వీ =జుణణ్%) ఏ ఎం రెడ్డి కళాశాల ల నుండి ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు ను ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమాలను భవిష్యత్ లో కూడా కొనసాగిస్తామని. రక్తదాన శిబిరం నిర్వహించడానికి సహకరించిన రెడ్ క్రాస్ వారికి ధన్యవాదాలు తెలిపారు.. అనంతరం జిల్లా చైర్మన్ డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని దానిలో భాగంగానే ఇటీవల %ఖచీూజ్ాఖ= దీూాణ +=ాఖూ% అనే కార్యక్రమాన్ని ప్రారంభించి నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీలో 900 మంది విద్యార్థిని విద్యార్ధులు కు, ఆక్స్ఫర్డ్ స్కూల్ నందు 500 మంది విద్యార్థిని విద్యార్ధులు కు, ఈ రోజు %ూ.వీ =జుణణ్% గ్రూప్స్ ఆఫ్ కాలేజెస్ నందు నిర్వహిస్తున్నామని, అదే విధంగా రక్త దాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ యొక్క రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన శ్రీమతి అట్లూరి శాంతి కి ప్రత్యేకించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 27 మంది రక్తదానం చేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పి వి యం శరత్ బాబు , కోశాధికారి మురళీ కృష్ణ , మేనేజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రేహామతుల్ల , మాజీ కౌన్సిలర్ మస్తాన్ వలీ , ప్రిన్సిపల్ డాక్టర్ జె గణేష్ ప్రసాద్ రెడ్డి, %చీజజ% ప్రోగ్రామ్ ఆఫీసర్ కె కృష్ణా రెడ్డి , కోఆర్డినేటర్ రవి శంకర్ , వివిధ విభాగాధిపతులు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏం అభివృద్ధి చేశారని.. ఏపీ నీడ్స్ జగన్!

## తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి ధ్వజం



పర్చూరు, నవంబర్ 11, ప్రజాపాలన : రాష్ట్రానికి ఏం సాధించారని, ఏమి అభివృద్ధి చేశారని...., ప్రజలను మోసం చేసేందుకు, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని చేయడం సిగ్గుచేటని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ధ్వజ మెత్తారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ను, మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఏ ఒక్కరు అడగటం లేదన్నారు. ఊరూరా బెల్టుషాపులు పెట్టి, నాసిరకం మద్యంతో, ప్రజల ప్రాణాలు పోగొట్టారని ఆరోపించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, చేసిన అభివృద్ధి పనులను సైతం, ప్రారంభించుకోలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.నాడు చేసిన అభివృద్ధి పనులకు, వైసీపీ రంగులు వేశారన్నారు.రాష్ట్రంలో యువత భవిష్యత్ ను నిర్వీర్యం చేశారన్నారు. ఇసుక, మట్టి, గాలి, నీరును వదల్లేదన్నారు. ప్రతిపక్ష నేతలపై అక్రమకేసులు పెట్టారని, ఇవన్నీ చేసినందు కా, ఏపీ నీడ్స్ జగన్ అంటూ, ప్రజలు నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించలేని, ఈ ప్రభుత్వానికి ప్రజల దగ్గరికి వెళ్లే అర్హత లేదన్నారు. ప్రజల్లోకి వెళ్లే వైసీపీ నేతలు, ఈఐదేళ్లలో ఏం అభివృద్ధి చేశారో, వాస్తవంగా లెక్కలు చెప్పాలన్నారు. ధర లు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో, 52 నెలల పాలనలో ఒక్కో కుటుంబంపై, మోపిన అదనపు భారం రూ.8,25, 549/-, విద్యుత్ ఛార్జీల భారం రూ.57 వేల కోట్లు మోపారన్నారు.అయినా కరెంటు కోతలు తప్పలేదన్నారు.బినామీలకు రూ. 2.2లక్షల కోట్ల విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి, స్మార్ట్ మీటర్లు, విద్యుత్ పరికరాల కొనుగోళ్లలో, రూ.15వేల కోట్ల కమిషన్ తాడేపల్లి ప్యాలెస్ కొట్టేసిందన్నారు. నాసిరకం మద్యం పోసి, 35లక్షల మందిని రోగాల బారిన పడేశారని, అందులో 30 వేల మంది ప్రాణాలు పోయాయని, ఆవేదన వ్యక్తం చేశారు.మద్యం కమి షన్ ఒక లక్ష కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కొట్టేసిందని, డ్రగ్స్, గంజాయితో యువత నిర్వీర్యమవుతుందని,ఈ ఆరోగ్య విపత్తును కప్పెట్టుకునేందుకు, ఆరోగ్య సురక్ష అని జగన్నాటకాలాడుతున్నారన్నారు.ఉచిత ఇసుక విధానం రద్దు చేసి, నాలుగు రెట్లు ఇసుక రేట్లు పెంచి, భవన నిర్మాణ రంగాన్ని కుప్పకూల్చి, 125 వృత్తులు, వ్యాపారాల్ని దెబ్బతీయటంతో, 30 లక్షల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. నవరత్నాల పేరు తో నవమోసాలు చేస్తున్నాడని,అమ్మ ఒడికి రూ.13వేలుఇచ్చి,నాన్న బుడ్డిలో రూ.70 వేలు కొట్టేస్తున్నాడన్నారు. డ్రైవర్ కు రూ.10 వేలు ఇచ్చి పెట్రోల్, ట్యాక్స్‌లు, పోలీసు జరిమానాలతో లక్ష కొట్టేస్తున్నారన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.1,14,000 కోట్లు దారి మళ్ళించారని, అన్న క్యాంటీన్, పసుపు-కుంకుమ, నిరుద్యోగభృతి, పండుగ కానుకల లాంటి, 120 సంక్షేమ పథకాలు రద్దు చేశాడన్నారు.14 లక్షల ఎకరాల అసైన్మెంట్ భూములు కాజేశారని, విశాఖ లోనే రూ.40 వేల కోట్ల భూము లను కబ్జా చేశారని, పంటలకు మద్ద తు ధర ఇవ్వనందున రైతులు రూ.51,700 కోట్లు నష్టపోయారన్నారు. కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదీజలాల్లో రాష్ట్ర హక్కులను ధారాదత్తం చేసి, రాయల సీమ, ఉత్తరాంధ్ర రైతులకు ద్రోహం చేశాడన్నారు. భూకబ్జాల కోసం విశాఖపై వాలుతున్నాడన్నారు.

# రాష్ట్రాభివృద్ధి కోసం జగన్..

### చీరాల అభివృద్ధి కోసం కరణం కావాల్సిందే.

### వైసిపి పట్టణ అధ్యక్షులు కోంద్రు బాబ్జి



చీరాల, నవంబర్ 11, ప్రజాపాలన : రాష్ట్రాభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమ పాలన కోసం మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్.., చీరాల నియోజకవర్గ అభివృద్ధి కోసం,ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మార్గదర్శకత్వంలో, వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్ ఎమ్మెల్యేగా కావాల్సిందేనని, వైసిపి పట్టణ అధ్యక్షులు కోంద్రు బాబ్జి అన్నారు.చీరాల మున్సిపల్‌పరిధిలోని, హరిప్రసాద్ నగర్-1సచివాలయ పరిధిలో, జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారధులు, వాలంటీర్లు, ఇంటింటికీ తిరిగి మళ్ళీ జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో వైఎస్సార్ సిపి పట్టణ అధ్యక్షులు కోంద్రు బాబ్జీ, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, జిల్లాకార్యదర్శి శిఖా సురేష్, జేసియస్ పట్టణ ఇంచార్జీలు కోలా శివ, దాసరి రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు మించాల సాంబశివరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, చిలుకోటి శ్రీనివాసరావు, బట్టు పోతు రాజు, రత్నబాబు, దీపక్, కృపారావ్, సచివాలయ కన్వీనర్ జగ్గారావు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయసిబ్బంది, గృహ సారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# పట్లోళ్ల రామచంద్ర రెడ్డి మెమోరియల్ బ్యాడ్మింటన్ పోటీలు

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి శ్రీ పట్లోళ్ల రామచంద్ర రెడ్డి మెమోరియల్ బ్యాడ్మింటన్ పోటీలు టోర్నమెంట్ పోటీలు ఈనెల 12వ తేదీన తాండూర్ లో జరగనున్నట్లు మాస్టర్ మనోహర్ తెలిపారు. పోటీలలో పాల్గొనేవారు 500 రూపాయల ఫీజును నమోదు చేసి పాల్గొనాలని అదేవిధంగా గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 5000 రూపాయలు రెండవ గోమతిగా 2000 రూపాయల నగదు అందజేయనున్నట్లు వారు తెలిపారు. పోటీలు తాండూర్ టీసలో జరగనున్నట్లు యజమాన్యం ఒక ప్రకటనలు తెలిపింది.






















## ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి



కనిగిరి ప్రజాపాలన ప్రతినిధి :పామూరు పట్టణం ముస్లిం సంక్షేమ సంఘం కార్యాలయం లో కనిగిరి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 135 యువ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించారు నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు షేక్ హాజీ గౌస్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ హుస్సేన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ రషీద్ షేక్ ఖాదర్ భాషా (ఖాజీ )పామూరు మండలం వర్కర్స్ అధ్యక్షులు షేక్ సుభాని పామూరు మండల యూత్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ షేక్ సలాం ఖాజా మొహిద్దీన్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని మండల ప్రచార కార్యదర్శి షేక్ ఖాజా నాయబ్ రసూల్ షేక్ ఖాసిం షేక్ నాయబ్ రసూల్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

పాకాల ::ప్రజాపాలన ప్రతినిధి : తిరుపతి, చిత్తూరు ఎన్.హెచ్ 140



హైవే శంఖంపల్లి సమీపము నందు గుర్తు తెలియని వాహనం ఢీకొని పాకాల మండలము, పెద్దబయనపల్లి పంచాయితీ కి చెందిన యన్.కిషోర్, వయస్సు 21 సంవత్సరములు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే పాకాల మండలం పెద్దపైన పల్లి పంచాయతీ మరియు గ్రామము నకు చెందిన తాపి మేస్త్రి పనుల వలన జీవనము సాగిస్తున్న నంగిని భాస్కర్, రెండవ కుమారుడి యన్.కిషోర్, వయస్సు 21 సంవత్సరములు ఇంటర్ వరకు చదువుకొని గాదంకి టోల్ ప్లాజా నందు టోల్ కలెక్టర్ గా పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి హీరో ఫ్యాషన్ మోటార్ సైకిల్ %ూ 03 జూ% 5930 నంబరు గల వెహికల్ లో. రాత్రి సుమారు 8-45 గంటలకు నేంద్రగుంటకు పోయి వస్తానని ఇంటి నుండి వెళ్ళినాడు. నేంద్రగుంటకు పోతుండగా శంఖంపల్లి ఆంజనేయస్వామి గుడికి సమీపములోని గుర్తు తెలియని వాహన ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. పాకాల పోలీసులు విషయం తెలుసుకొని సంఘటన స్థలం చేరుకొని కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు.

# మలిశెట్టి ఆధ్వర్యంలో పవనన్న ప్రజా బాట

**రాజంపేట జనసేన పార్టీ**
**అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ**



రాజంపేట ప్రజాపాలన ప్రతినిధి :రాజంపేట పట్టణం ఆకుల వీధి, కొలిమి వీధి, బంద్రాలు వీధి,గ్రామంలో జనసేన రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో 125వ రోజు పవనన్న ప్రజా బాటకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మలిశెట్టి జనసేన నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి జనసేన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పంతులు చేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన అధినేతకు పవన్ కళ్యాణ్ కు ఓట్లు వేసి జనసేన పార్టీని అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. ఎక్కడ చూసినా దౌర్జన్యాలు గుండా రాజకీయాలు దోపిడీలు చేస్తూ వైకాపా పాలన కొనసాగుతుందని తెలిపారు ఎదురు తిరిగిన వారిపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని నానా రకాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారని వివరించారు. ఈసారి మళ్లీ జగనే అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలు బతకలేరని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు భాస్కర్ పంతులు, కత్తి సుబ్బరాయుడు, పోలిశెట్టి శ్రీనివాసులు, కొత్తూరు వీరయ్య ఆచారి , గోపి,నారా కిషోర్ ,జనసేన వీర మహిళలు జడ్డ శిరీష, మాధవి ,తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాడలో ప్రారంభమైన ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం..



గొల్లప్రోలు, ప్రజాపాలన ప్రతినిధి :గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో జగనన్న ఆదేశాలు మేరకు "ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు గురువారం ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షులు అరిగెల రామయ్యాదొర పార్టీ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం 1లో "మా నమ్మకం నువ్వే జగనన్న" కార్యక్రమం లో భాగంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు తో కూడిన బోర్డు ను జడ్పీటీసీ వులవకాయల నాగలోవరాజు, ఎంపీపీ తదితరులు ఆవిష్కరించారు. తర్వాత పార్టీ గృహ సారదులు, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్ లు, పార్టీ కార్యకర్తలు ఇంటింటా పర్యటించి ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం చేపట్టారు. ఇంటింటా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం లో ఆత్మ చైర్మన్ కడిమిశెట్టి కుమార భాస్కర్ రెడ్డి, యువజన అధ్యక్షులు మద్దాల రాజా, పార్టీ అధ్యక్షులు వెలుగుల సత్యనారాయణ, ఎంపీటీసీ ఆకుల శ్రీను, సర్పంచ్ పంపన సుబ్బలక్ష్మి సూర్యచంద్రరావు, ఏ. విజయనగరం సర్పంచ్ ముదునూరి కొండబాబు రాజు, దంగేటి నాగేశ్వరావు, ఎద్దు లోవరాజు, గుంద్ర సీతారామ్, నాగళ్ళ కృష్ణ, విప్పర్తి లాజర్, ఇంటి నారాయణ రావు, పంపన గన్నియ్య, వెలుగుల బాబ్జి, సకినాల బాబ్జి, దెయ్యాల లాజర్, గోరంట్ల సంజీవ్, భారీ ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ ప్రత్యేక దశ అడ్మిషన్ల ప్రక్రియలో 1510 మందికి సీట్లు కేటాయింపు

**ఎపిఈఎపిసెట్ - 2023 కన్వీనర్ చదలవాడ నాగరాణి**



ప్రజాపాలన ప్రతినిధి : ఇంజనీరింగ్ ప్రత్యేక దశ అడ్మిషన్ల ప్రక్రియలో 1510 మందికి సీట్లు కేటాయించినట్లు ఎపిఈఎపిసెట్ కన్వీనర్, సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఉన్నత విద్యామండలి జారీ చేసిన జీవో నెం.179ను అనుసరించి ఏపీఈఈసెట్-2023 లో అర్హత సాధించిన అభ్యర్థుల కోసం ఈ ప్రత్యేక అడ్మిషన్ల ప్రక్రియను నిర్దేశించగా, 1735 మంది ఐచ్చికాలను నమోదు చేసుకున్నారన్నారు. కేవలం ఈ సంవత్సరానికి మాత్రమే వర్తించేలా ఈ కౌన్సిలింగ్ ను చేపట్టామని పేర్కొన్నారు. తొలి, మలి దశ కౌన్సిలింగ్, స్పాట్ అడ్మిషన్లలో ప్రవేశం పొందలేని విద్యార్థులు ఈ ప్రత్యేక దశ కౌన్సిలింగ్ ను సద్వినియోగం చేసుకున్నారని నాగరాణి తెలిపారు. విద్యార్థుల నుండి భిన్న రూపాలలో వచ్చిన అభ్యర్థనల ఫలితంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ప్రత్యేక కౌన్సిలింగ్ కు అనుమతి ఇచ్చారని, విద్యా శాఖ మంత్రి బొత్సా సత్యన్నారాయణ ప్రత్యేక చొరవ చూపారని నాగరాణి పేర్కొన్నారు. ప్రత్యేక రౌండ్ లో చేసిన ప్రవేశాలకు కూడా కన్వీనర్ కోటాతో సమానంగా ఫీజు రీఎంబర్స్ మెంట్ వంటి అన్ని రకాల ప్రభుత్వ పథకాలకు అనుమతి ఉందని కన్వీనర్ వివరించారు. సీట్లు కేటాయించిన కళాశాలలో నవంబరు 14వ తేదీ లోపు విద్యార్థులు వ్యక్తిగతంగా రిపోర్టు చేయవలసి ఉందని ఎపిఈఎపిసెట్ కన్వీనర్, సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

## ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలన్నా, స్వేచ్ఛగా బ్రతకాలన్నా.. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలి..!



అమరావతి ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలన్నా, రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛగా బ్రతకాలన్నా ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన పెట్టాలని అభిప్రాయపడ్డారు తెలుగుదేశం పార్టీ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ..ముఖ్యమంత్రి పదవితో రాష్ట్రాన్ని ఎలా దొచుకోవచ్చు అని వైఎస్ జగన్ నిరూపించారు.. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టి 45 వేల కోట్లు దోచుకున్నాడు.. పదహారు నెలలు జైల్లో ఉండి రాష్ట్రాన్ని ఎలా దొచేయాలి అనే ప్లాన్ వేశాడు.. అధికారం అడ్డుపెట్టుకుని ల్యాండ్, సాండ్ మైన్, వైన్ ల పేరు తో మూడున్నర లక్షల కోట్లు దోచేశారు అని సంచలన ఆరోపణలు చేశారు..ఈ రాష్ట్రానికి జగన్ ఎందుకు వద్దో చెబుతూ త్వరలో పుస్తకం విడుదల చేస్తాం అని ప్రకటించారు కన్నా.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ , అమరావతిని నిర్వీర్యం చేశారు, పెండింగ్ ప్రాజెక్ట్స్ అటకెక్కించారు.. ఉద్యోగులను మోసం చేశారు.. రాష్ట్రాన్ని తెలంగాణకు తాకట్టు పెట్టాడు, మళ్ళీ అధికారం ఇస్తే ఏ బ్రిటిష్ వాళ్లకు తకట్టు పెడతాడో అని రాష్ట్ర ప్రజలు భయపడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని నాసిరకం సారాయికి కేంద్రంగా చేశారు.. నకిలీ మద్యం తాగి 30 వేల మంది చనిపోయారని తెలిపారు. నవరత్నాల పేరుతో కొన్ని డబ్బులు ఇచ్చి పన్నులు రూపంలో ప్రజలను దోచేస్తున్నారంటూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు లక్షా పద్నాలుగు వేల కోట్లు అక్రమ మార్గంలో వాడుకున్నారు.. అందుకే రాష్ట్ర ప్రజలు జగన్ ను వద్దనుకుంటున్నారని తెలిపారు తెలుగుదేశం పార్టీ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ..

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కి నివాళులర్పించిన..ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర నగర నాయకులు




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్. మస్తాన్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి కార్యక్రమం శాంతినగర్ 61వ డివిజన్ లో ఫర్జానా మెడికల్ షాప్ వద్ద నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా విచ్చేసి తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యకర్తలకు విద్యార్థులకి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ భారతదేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు గుణాత్మక విద్యకు మార్గదర్శి గొప్ప విజనరీ పర్సన్ ,భారతరత్న అవార్డు గ్రహీత, స్వాతంత్ర సమరయోధుడు. విద్య తోనే ఆజాదీ అని ఎలుగెత్తిన ఒక మహోన్నతమైనటువంటి వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు నీతికి నిజాయితీకి నిలువెత్తు ప్రతిరూపం తొలి ఐఐటి వ్యవస్థాపకుడు ఆజాద్ ఇలాంటి నాయకులను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ని ఆదర్శంగా తీసుకునే మేము ఈ ఆజాద్ ముస్లిం కమిటీ అనేది స్థాపించామని తెలిపారు ఈ కార్యక్రమంలో మంజూరే ఖుదా ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బషీర్, ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సాజిద్ అలీ, రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ మౌలాలి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి షేక్ హుస్సేన్,రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ సమీనా ఫాతిమా, రాష్ట్ర కోశాధికారి షేక్ రఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు సోహేబ్ , నగర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్ వలీ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు మహమ్మద్ షబానా, డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ , స్థానిక మసీదు పెద్దలు అన్వర్ , మస్తాన్ , యువ నాయకులు అబ్దుల్లా, యూసఫ్ , ఇర్ఫాన్ తదితర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు

## చంద్రమోహన్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి-పవన్ కల్యాణ్



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి :చంద్ర మోహన్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి అంటూ ఎమోషనల్ అయ్యారు జనసేన చీఫ్, నటుడు పవన్ కల్యాణ్. చంద్ర మోహన్ కన్ను మూశారని తెలిసి ఆవేదన చెందాను..ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు పవన్ కళ్యాణ్. ఆయన్ని తెరపై చూడగానే మనకు ఎంతో పరిచయం ఉన్న వ్యక్తినో, మన బంధువునో చూస్తున్నట్లు అనిపించేదని చెప్పారు..కథానాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనదైన నటనను చూపించారన్నారు. పదహారేళ్ళ వయసు, సిరిసిరి మువ్వ, సీతామాలక్ష్మి, రాధా కళ్యాణం లాంటి చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించారని కొనియాడారు. చంద్ర మోహన్‌తో మా కుటుంబానికి స్నేహ సంబంధాలు ఉన్నాయన్నారు. తెలుగు ప్రేక్షకులలో అన్ని తరాలవారికి చంద్రమోహన్ చేరువయ్యారని గుర్తు చేశారు. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి అంటూ పవన్ కల్యాణ్ నివాళులు అర్పించారు..

## దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ప్రతీక దీపావళి...



రైల్వే కోడూరు :ప్రజాపాలన ప్రతినిధి :దుష్ట శిక్షణ శిష్ట రక్షణకు ప్రతీకగా దీపావళి నిలిస్తుందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. జ్ఞానానికి, ఆనందానికి , వికాసానికి, విజయాలకు ప్రతిరూపం దీపావళి అని పేర్కొన్నారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తిల శోభావాళి అని, ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఈ దీపావళి అని ఆయన తెలిపారు. దీపావళి అంటే దీపాల వరుస ...ఈ దీపావళి ఆంధ్రప్రదేశ్ కు విజయాల వరుస కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ సకల శుభాలు, శాంతి సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలు అందాలని,ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని , అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞానపు వెలుగులు, ఆనంద దివ్వెలు వెలగాలని ఆయన ఆకాంక్షించారు.మన రైల్వే కోడూరు నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## టపాకాయల దుకాణాలను సందర్శించిన డి.ఎస్.పి చైతన్యకుమార్



రైల్వే కోడూరు :ప్రజాపాలన ప్రతినిధి :అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు లో రెడ్డివారిపల్లె సమీపంలో ఏర్పాటు చేసిన టపాకాయల .దుకాణాలను శనివారం ఉదయం రాజంపేట డిఎస్పి చైతన్యకుమార్ ప్రతి దుకాణాన్ని సందర్శించి దుకాణదారులకు సూచనలు తెలియజేశారు. విశాలమైన మైదానంలో దూర దూరముగా షాపులను ఏర్పాటు చేయించిన సిఐ మధుసూదన్ రెడ్డి, ఎస్ఐ డాక్టర్ నాయక్, ఎస్సై 2 వెంకటేశ్వర్లను, అభినందించారు.రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలకు డిఎస్పి చైతన్యకుమార్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. రైల్వే కోడూరు ఎస్సై డాక్టర్ నాయక్ కోడూరు మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు చెబుతూ కొన్ని జాగ్రత్తలు చెప్పారు .

## హిందీ, తెలుగు భాషలు రెండు కళ్ళు

**జర్నలిస్ట్ సంఘ నాయకులతో ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్**



ప్రజాపాలన ప్రతినిధి : జాతీయ భాష హిందీ, మాతృభాష తెలుగు ప్రాశస్త్యాన్ని నలుదిశలా చాటిచెప్పేందుకు తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని పార్లమెంట్ మాజీ సభ్యులు, సాహితీవేత్త ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. గురువారం విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ హిందీ భవన్ లో జర్నలిస్ట్ సంఘ నాయకులు యార్లగడ్డ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ హిందీ, తెలుగు భాషలు తనకు రెండు కళ్ళు లాంటివని, వాటి గొప్పతనాన్ని తెలియజెప్పే సాహితీ ప్రక్రియను కొనసాగిస్తానన్నారు. యార్లగడ్డ ఈ నెల 24న జరగనున్న తన 70 వసంతాల ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆహ్వానపత్రికను సీనియర్ పాత్రికేయులు నిమ్మరాజు, చలపతిరావు, జర్నలిస్ట్ డి. హరనాథ్ కు అందజేశారు. అనంతరం వీరు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ను సత్కరించారు.

## అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయం: కోన రఘుపతి



బాపట్ల జిల్లా ప్రజపాలన అక్టోబర్ 11: దేశంలో విద్యా రంగం అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం బాపట్ల కలెక్టరేట్ ఆవరణలోని స్పందన సమావేశ మందిరంలో శనివారం జరిగింది. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి అతిధులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, కలెక్టరేట్ ఏవో కె గోపికృష్ణ, వక్ఫ్ బోర్డ్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని, ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్ హుస్సేన్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బ్లాక్ స్పాట్లను పరిశీలించిన ఏసీబీ జనార్ధన్ నాయు డు సిఐ హనీష్




నందిగామ నవంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధిఎన్ .టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టా టాఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, రూరల్ డి.సి.పి అజి త్ వెజెండ్లఐ.పి.ఎస్ పర్యవేక్షణలో ఏసిపి జనార్ధన నా యుడు టౌన్ సిఐ హనీష్ నందిగామ పోలీస్ స్టేషన్ ప రిధిలో యక్సిడెంట్ అయ్యో ఏరియాలు (బ్లాక్ స్పాట్స్) గుర్తించ్చి సదరు యాక్సిడెంట్ జరిగే చోట యాక్సిడెం ట్ లు జరగకుండా బ్యారికేడ్స్, డ్రమ్స్, కోన్స్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వాహనదారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రమాదం జరుగు స్థలాలను గు ర్తించేలా బోర్డులు ఏర్పాటు చేశామని ఆ ప్రదేశాలలో కొంచెం జాగ్రత్త వహించి వాహనాలు నడపాలని వారు సూచించారు

## పత్రికా మిత్రులకు ఎటువంటి షరతులు లేకుండా నివేశన స్థలాలు ఇవ్వాలి: సిపిఐ జిల్లా సమితి



బాపట్ల జిల్లా ప్రజపాలన అక్టోబర్ 11: బాపట్ల పట్టణం స్థానిక సిపిఐ జిల్లా సమితి కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో జెల్ది భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాత్రికేయులకు 3 సెంట్లు నివేశన స్థలాలు ప్రకటించడం హర్షింపదగ్గ పరిణామం. కానీ కనీసం ఐదు శాతం మంది జర్నలిస్టులకు లబ్ధి చేకూరదని అందని ద్రాక్ష పండు లా వ్యవహరిస్తున్న షరతులపై మండిపడ్డారు సీనియర్ జర్నలిస్ట్ సిపిఐ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్. ప్రత్యేకించి మాట్లాడుతూ చిన్నప్పుడు చదువుకున్న మిత్రలాభం మిత్రభేదం కథలో కొంగ నక్క సామెత గుర్తుకొస్తుంది జర్నలిస్టుల నివేశన స్థలాల ప్రకటన చూస్తుంటే. కోట్ల రూపాయలకు పడగలెత్తిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు వర్తించని నిబంధనలు ఏ ఆధారం లేని పాత్రికేయుడికి ఎందుకు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా వ్యవహరిస్తున్న పాత్రికేయుల సంక్షేమ పథకం అమలకు షరత్తులు విధించడం సరైన పద్ధతి కాదని అన్నారు. కొంగ నక్కని విందుకు ఆహ్వానించి కూజాలో పాయసం పోసి తాగమన్నట్టుగా ఉంది జగన్మోహన్ రెడ్డి పాత్రికేయులు పై చూపిస్తున్న సంక్షేమ అమలు విధానం. ఎటువంటి షరతులు లేకుండా నివేశన స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని సిపిఐ జిల్లా సమితి డిమాండ్ చేసింది.

## టిడిపి వీడి వైసీపీలో చేరిక కండువా కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 11 ప్రజా పాలన ప్రతినిదిమం డలపరిధిలో బలుసుపాడు గ్రామం 8వ వార్డ్ మెంబర్ మల్లెల పిచ్చయ్య ప్రతిపక్ష టిడిపిని వీడి అధికార వై యస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సం దర్భంగా చేరిన వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలో కి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీ సీ సెల్ అధ్యక్షులు వేముల మల్లేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కుంచపు నారాయణ, ఉప్పుతోళ్ళ భూషయ్య,గుంజ హుస్సేన్ తదితరులు పాల్గొన్నా రు.

# మౌలానాకు ఘన నివాళి

## ఆజాద్ సేవలు ఆదర్శనీయం మంత్రి అంబటి



సత్తెనపల్లి : ప్రజాపాలన ప్రతినిధి: మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర సమరయోధుడిగా, జాతీయవాదిగా, హిందూ ముస్లిం ఐక్యత కోసం కృషి చేసిన సుప్రసిద్ధ నేతగా, తొలి విద్యాశాఖ మంత్రిగా ... విస్తృతమైన సేవలు అందించారని ..ఆయన స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మంత్రి నివాళులర్పించారు. ఆయనతోపాటు సత్తెనపల్లి పూర్వశాసన సభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్లు షేక్ నాగూరు మీరాన్, కోటేశ్వరావు నాయక్ , పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి,పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ , పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు

## ఘనంగా పక్కాల జన్మదిన వేడుకలు




సత్తెనపల్లి : ప్రజాపాలన ప్రతినిధి: ప్రముఖ న్యాయవాది, సీనియర్ నాయకులు పక్కాల సూరిబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నాయకులు , కార్యకర్తలు. అభిమానులు అభినందనలతో ఆయనను ముంచెత్తారు. శనివారం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయం లో జరిగిన ఆయన జన్మదిన వేడుకలలో రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు , పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర్ రెడ్డి , గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయ రాజనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ముందుగా పక్కాల చేత కేక్ కట్ చేయించి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. గజ మాలలు వేసి అభినందనలు తెలియజేశారు. శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్న స్థితికి రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, పట్ట ణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి , వైస్ చైర్మన్ లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరావు నాయక్ , పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ పలువురు కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అమ్మ ఒడికి రూ.13 వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో రూ.70 వేలు కొట్టేస్తున్న వైసిపి




బాపట్ల జిల్లా ప్రజపాలన అక్టోబర్ 11 ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో 52 నెలల వైసిపీ పాలనలో ఒక్కో కుటుంబంపై అదనపు భారం మోపారు విద్యుత్ ఛార్జీల భారం రూ.57 వేల కోట్లు మోపారు అయినా కరెంటు కోతలు,నాసిరకం మద్యం పోసి 35 లక్షల మందిని రోగాల బారిన పడేశారు. అందులో 30 వేల మంది ప్రాణాలు పోవడం వల్ల వారి భార్యల మాంగల్యాలు మంటకలిశాయి. ఈ ఆరోగ్య విపత్తును కప్పెట్టుకునేందుకు ఆరోగ్య సురక్ష అని జగన్నాటకాలాడుతున్నారు. ఉచిత ఇసుక విధానం రద్దు చేసి, నాలుగు రెట్లు ఇసుక రేట్లు పెంచి, భవన నిర్మాణ రంగాన్ని కుప్పకూల్చి 125 వృత్తులు, వ్యాపారాల్ని దెబ్బతీశారు. 30 లక్షల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారునవరత్నాల పేరుతో ప్రజలను నవమోసాలు చేస్తున్నారు. అమ్మ ఒడికి రూ.13 వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో రూ.70 వేలు కొట్టేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.1,14,000 కోట్లు దారి మళ్ళించారు. అన్న క్యాంటీన్, పసుపు-కుంకుమ, నిరుద్యోగభృతి, పండుగ కానుకలు లాంటి 120 సంక్షేమ పథకాలు రద్దు చేశారు. ఈ కార్యక్రమం లో ముక్కామల సాంబశివరావు, ఖాసీం, గుడిపల్లి సాంబశివరావు,బాజీ,సైదా,చెన్నుపాటీ కిషోర్,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా రక్షణ బేరిసభను జయప్రదం చేయండి: సిపిఎం

నందిగామ నవంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి ఈనె ల 15వ తారీకు జరగబోయే ప్రజారక్షణ బేరి సభను



విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ పిలుపు ని చ్చింది దీనిలో భాగంగా ప్రచార జాత ని ర్వ హి ం చ డ ం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం నందిగామ కార్యదర్శి కె.గోపాల్ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం మాట్లాడు తూరాష్ట్రాన్ని ద్రోహం చేసిన బిజెపిని ఓడించండన్నా రుబిజెపికి కొమ్ము కాసే పార్టీలు వ్యతిరేకించండన్నా రురాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్బంధ విధానాలపై పోరాడండిఅంటూ జాతలో నినదించారుఈ సంద ర్భంగా నందిగామ రూరల్ గ్రామాల్లో ప్రజలు జాతా దృష్టికి తీసుకువచ్చింది సమస్య సాగు చేస్తున్న పం టకి సాగునీరు లేక ఎండిపోతున్నాయని సిపిఎం దృ ష్టికి తీసుకొచ్చారునందిగామ రూరల్ రాఘవపురం కమ్మవారిపాలెం పల్లగిరి హనుమంతుపాలెం మునగ చర్ల అంబారుపేట చందాపురం కేతవీరునీపాడు గ్రా మాల్లో సిపిఎం ప్రచార జాత నిర్వహించారునవంబర్ 15 సభకు సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి పొలిటిబ్యూరో సభ్యులు కామ్రేడ్ బివి రాఘవులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి .శ్రీనివాసరావు రాష్ట్ర నాయకులు ఈ సభలో పాల్గొని ప్రసంగిస్తారన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నం దిగామ కమిటీ సభ్యులు,కరి వెంకటేశ్వరరావు, వి.ర విశేఖర్,జి.గోపినాయక్, నారాయణ బి.లాజర్ ,జంగా దమోదర్ ,షేక్ హస్సన్ ,రాఘవపురం కార్యదర్శి కటా రపు విఠలరావు ,కమ్మవారిపాలెం కార్యదర్శి కటికల సురేష్ కటారపు రాయప్ప ,పల్లగిరి వేల్పుల అబ్రాహం తదితరులు పాల్గొన్నారు

## సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: సెంట్రల్ నియోజకవర్గ ప్రజానీకానికి రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కోటి ఆనందాల కాంతులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతీ ఇంటి లోగిలి దీపకాంతులతో వెలుగులీనాలని.. నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని కోరుకున్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేలా, ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా దీవించాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వును చూడాలనే తపనతో అనుక్షణం పనిచేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశయం నెరవేరేలా ఆయనకు మరింత శక్తిని ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు. ప్రతిఒక్కరూ క్షేమకరంగా, పర్యావరణహితంగా దీపావళిని జరుపుకోవాలని.. ప్రకృతికి విఘాతం కలిగించని, కాలుష్య రహిత గ్రీన్ టపాసులనే కాల్చాలని తెలిపారు. సర్వమతాల వారు ఆనందంగా జరుపుకునే వేడుకలలో.. నియోజకవర్గ ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో సెక్యూరిటీ గార్డు మృతి

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 11 : విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం తగరపువలస కొండపేట గ్రామానికి చెందినటువంటి ఉడికల పైడిరాజు తండ్రి లేటు అప్పలస్వామి, వృత్తి రిచ్య నాన్ స్టాప్ రెస్టారెంట్లో గిస్తాని జంక్షన్ వద్ద నైట్ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు, 10/11/2023 నాడు కూడా డ్యూటీకి వెళ్లగా మార్గ మధ్యలో రోడ్డు ప్రమాదానికి గురైనారు అని హోటల్ మేనేజ్మెంట్ ఫోన్ చేసి చికిత్స నిమిత్త స్థానిక యన్ ఆర్ ఐ హాస్పిటల్ కి తరిలించం అని చెప్పారు అప్పటికి ఆయన మరణించారు అని డాక్టర్ చెప్పగా కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు చేరుకొని వివరాలు తెలుసుకోగ గొస్తని నది జంక్షన్ యన్ హెచ్ 16 రోడ్డు దాటుతుండగా పల్సర్ బైక్ %ూజూ 39ంజూ%1387 విశాఖపట్టణం నుంచి విజయనగరం వెళ్ళే వ్యక్తి వేగంగా వచ్చి డికొట్టడంతో తలకు బలంగా రోడ్డు దెబ్బ తగిలి చెవుల నుంచి రక్తస్రావం ఎక్కువగా కావడం వల్ల అక్కడకి అక్కడే మృతిచెంది నట్టు వివరించగా దిని నిమిత్తం ఆమె భార్య ఉడికల రమయమ్మ భీమిలి పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు మేరకు స్టేషన్ సిబ్బంది వివరాలు సేకరించి తగు శిక్ష పడేలా చేసి బాధితులకు న్యాయం జరిగేలా చేస్తాం అని పేర్కొన్నారు.

## డైట్లో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ప్రిన్సిపాల్ సుధాకర్

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 11: స్వాతంత్ర్యం అనంతరం ఏర్పడిన మొదటి ప్రభుత్వంలో సుదీర్ఘంగా 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసి దేశంలో విద్యా సంస్కరణలకు విశిష్టమైన కృషిచేసి, ఆధునిక విద్యకు ఆద్యుడిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ నిలిచారని డైట్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ అన్నారు. డైట్లో జాతీయ



విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన పలువురు ఛాత్రోపాధ్యాయులు మాట్లాడారు. ప్రజలందరూ అక్షరాస్తులుగానే మిగిలిపోకుండా విద్యావంతులుగా ఎదగడానికి విద్యాసంస్థలు కృషి చేయాలని, దేశంలో ప్రతి ఒక్కరికి విద్య అవకాశాలు పొందే విధంగా వ్యవస్థను ఏర్పరచాలని ఆధునిక సాంకేతిక నైపుణ్యాలతో పాటు భారతీయ విలువలను విద్యలో జోడించాలని పలువురు అభిప్రాయపడ్డారు ఈ సదస్సులో వైస్ ప్రిన్సిపల్ గొట్టేటి రవితోపాటు ఛాత్రోపాధ్యాయులు సమీరా, సతీష్, దుర్గా నందిని, శ్యామల, చంద్రిక, కెజియా మొదలగువారు మాట్లాడారు. సదస్సులో మాట్లాడిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ప్రిన్సిపాల్ అందజేసారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు జె. మాధవి, పి. హరిణి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొన్న బాపట్ల శాసన సభ్యులు



బాపట్ల జిల్లా ప్రజపాలన అక్టోబర్ 11బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామ వైసీపీ యువనాయకుడు సూరగాని దుర్గా ప్రసాద్ గౌడ్ వివాహ రిసెప్షన్ వేడుకలలో బాపట్ల శాసన సభ్యులు మరియు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పాల్గొని వధూవరులను ఆశీర్వదించగా..%ఓజూ౩% పిట్ల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వైసీపీ కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్, యజలి వైసీపీ ఇంఛార్జి పేరాల సురేష్, వైసీపీ సీనియర్ నాయకులు ఆట్ల అయ్యప్ప రెడ్డి, హరిబాబు రెడ్డి, మాజీ ఎంపీటీసీ శామ్యూల్ జాన్, ఉప సర్పంచ్ వెంకట రెడ్డి, మార్పు బెనర్జీ, ఉపాధ్యాయులు నక్కా సంతోష్, వైసీపీ యువ నాయకులు పాపారావు, షరీఫ్, రత్నం, వాలంటీర్ కార్తీక్ మరియు పార్టీ నాయకులతో కలిసి పాల్గొని వదూవరులకు శుభాకాంక్షలు తెలియ జేస్తున్న నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రముఖ నటుడు చంద్రమోహన్ కన్నుమూత



ప్రముఖ నటుడు చంద్రమోహన్ (82) శనివారం (నవంబర్ 11) ఉదయం మృతి చెందారు. అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతు తుదిశ్వాస విడిచారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న చంద్రమోహన్ అపోలోలో చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది. శనివారం ఉదయం ఆరోగ్యం విషమించడంతో తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో టాలీవుడ్ శోకసంద్రంలో మునిగిపోయింది. ఆయన మృతి పట్ల సినీ..రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటిస్తున్నారు. సీనియర్ నటుడు మురళీ మోహన్ ..చంద్రమోహన్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. హీరోగా...కమెడియన్ గా..క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో సినిమాలు చేసారు. 55 ఏళ్ల సినీ జీవితంలో ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించారు. చంద్రమోహన్ తెరంగేట్రానికి ఆయనే బీజం! 1966 లో రంగుల రాట్నం సినిమాతో తెరంగేట్రం చేసారు. ఆయన అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్ రావు. మొత్తం 900లకు పైగా సినిమాల్లో నటించారు. హీరోగా 175 సినిమాల్లో నటించారు. 1945 మే 23న కృష్ణా జిల్లా పమిడి ముక్కలో గ్రామంలో జన్మించారు. 1987 లో చందమామ రావే సినిమాకు ఉత్తమ హాస్య నటుడిగా తొలి నంది అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత 2005లో అతనొక్కడే సినిమాలో నటనకు గానూ మరో నంది సొంతం చేసుకున్నారు. ముఖ్యంగా కె. విశ్వనాద్ కాంబినేషన్ లో ఆయన చేసిన సినిమాలు చంద్రమో హన్ కి ప్రత్యేకమైన గుర్తింపు తీసుకొచ్చాయి. నాటి తరం నటీనటులతో ఎంతో సన్నిహితంగా ఉండేవారు. ముఖ్యంగా శోభన్ బాబు..మురళీ మోహన్ లాంటి నటీనటులతో ఆయన స్నేహం ఎంతో ప్రత్యేకమైనది.

# "సలార్" ట్రైలర్ యూనివర్సల్ వెర్షన్ పై లేటెస్ట్ క్లారిటీ.!




పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం "సలార్" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం పట్ల ఫ్యాన్స్ అయితే ఎప్పటి నుంచో ఓ రేంజ్ లో ఎగ్జైటెడ్ గా ఉండగా మేకర్స్ సినిమా సాలిడ్ ట్రైలర్ కట్ పై కూడా రీసెంట్ గానే మాసివ్ అప్డేట్ కూడా అందించారు. ఇక ఈ ట్రైలర్ కోసం అంతా ఓ రేంజ్ లో ఎదురు చూడడం స్టార్ట్ చేశారు. అయితే ఈ ట్రైలర్ పై ఓ బజ్ అయితే బయటకి వచ్చింది. ఈ ట్రైలర్ ఐ కూడా మేకర్స్ కేవలం ఒక్క భాషలోనే అది కూడా యూనివర్సల్ గా ఇంగ్లీష్ లోనే తీసుకొస్తారని కొన్ని వార్తలు వినిపించాయి అయితే దీనిపై ప్రభాస్ టీం నుంచి ఇంట్రెస్టింగ్ క్లారిటీ వచ్చింది. ట్రైలర్ విషయంలో అలాంటిది ఏమి లేదని ఒకవేళ ఏమన్నా ఉంటే అప్డేట్ అందిస్తామని తెలిపారు. సో సలార్ ఒక్క భాషలోనే రిలీజ్ అనేది అవాస్తవం అని చెప్పాలి.

# ఓటిటిలో సిద్ధార్థ్ "చిన్నా" రిలీజ్ కి డేట్ ఖరారు.!

టాలెంటెడ్ హీరో సిద్ధార్థ్ నుంచి రీసెంట్ గా వచ్చిన ఇంట్రెస్టింగ్ ఎమోషనల్ అండ్ థ్రిల్లర్ డ్రామా "చిన్నా". మరి తమిళ్ లో భారీ సక్సెస్ అందుకున్న ఈ చిత్రాన్ని సిద్ధార్థ్ ఇతర భాషల్లో కూడా విడుదల చేసి మంచి సక్సెస్ ని అందుకున్నాడు. అయితే తెలుగులో మాత్రం తనకి మొదట చేదు అనుభవం ఎదురైనప్పటికీ తాను రిలీజ్ చేసాక ఈ చిత్రం తెలుగులో కూడా మంచి సక్సెస్ అని అయితే సాధించింది.మరి ఈ చిత్రాన్ని దర్శకుడు ఎస్ యూ అరుణ్ కుమార్ తెరకెక్కించగా ఫైనల్ గా ఈ చిత్రం అయితే ఓటిటి డెబ్యూ ఇచ్చేందుకు సిద్ధం అయ్యింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు అయితే ప్రముఖ సంస్థ డిస్నీం ప్లస్ హాట్ స్టార్ వారు సొంతం చేసుకోగా, ఇందులో ఈ చిత్రం ఈ నవంబర్ 17 నుంచి అయితే స్ట్రీమింగ్ కి వస్తున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది.మరి అప్పుడు కానీ మిస్ అయ్యినవారు ఉంటే ఈ చిత్రాన్ని ఓటిటి లో చూసి ఎంజాయ్ చేయవచ్చు. ఈ చిత్రాన్ని సిద్ధార్థ్ తన స్వీయ నిర్మాణంలో తెరకెక్కించగా తెలుగులో ఆసియన్ సినిమాస్ వారు రిలీజ్ చేశారు.



# సూర్య "కంగువ" రిలీజ్ డేట్ ఖరారు?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య హీరోగా దిశా పటాని హీరోయిన్ గా దర్శకుడు శివ తెరకెక్కిస్తున్న భారీ చిత్రమే "కంగువ". మరి ఇది సూర్య కెరీర్ లోనే ఆల్ టైం బిగ్గెస్ట్ సినిమా కావడంతో తమిళ తెలుగు సహా హిందీలో కూడా గట్టి హైప్ నెలకొంది. మరి దీనితో పాటుగా తమిళ్లో రికార్డ్ బిజినెస్ ని కూడా స్టార్ట్ చేసుకున్న ఈ చిత్రం ఇప్పుడు శరవేగంగా షూటింగ్ కంప్లీట్ చేసుకుంటుంది. ఇక ఈ అవైటెడ్ సినిమా రిలీజ్ పై అయితే ఇంట్రెస్టింగ్ బజ్ ఇప్పుడు వైరల్ గా మారింది. దీని ప్రకారం ఈ భారీ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 11న రిలీజ్ కానున్నట్టుగా తెలుస్తోంది. మరి దీనిపై అధికారిక క్లారిటీ అయితే రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు అలాగే యూవీ క్రియేషన్స్ మరియు గ్రీన్ స్టూడియో వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే వరల్డ్ వైడ్ గా ఈ చిత్రం 10 భాషల్లో 3డి లో రిలీజ్ కాబోతోంది.




# ఆడియో రైట్స్‌లో దేవర నం.2

ఎస్ఎస్ రాజమౌళి ఆర్ఆర్ఆర్ తర్వాత ఎన్టీఆర్ వరుసగా పాన్ ఇండియా చిత్రాలపై దృష్టి సారించిన సంగతి తెలిసిందే. అతడు నటిస్తున్న తాజా చిత్రం దేవర కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 5న థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హై-ఎండ్ యాక్షన్ డ్రామాగా పేరొందిన ఈ పాన్-ఇండియా చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో జాన్వీ కపూర్ కథానాయికగా పరిచయం అవుతోంది. ఈ సినిమాకి పాన్ ఇండియా స్థాయిలో బజ్ నెలకొందని కథనాలొస్తున్నాయి. ఇంతకుముందు ఈ సినిమా డిజిటల్ రైట్స్ డీల్ భారీ ధరకు క్లోజ్ అయినట్లు వార్తలు వచ్చాయి. నెట్‌ఫ్లిక్స్ అన్ని భాషల స్ట్రీమింగ్ హక్కులను దాదాపు 150 కోట్ల రూపాయలకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. ఇప్పుడు ఆడియో రైట్స్ భారీ మొత్తానికి అమ్ముడయినట్లు వార్తలు వస్తున్నాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ మూవీ ఆడియోపై భారీ అంచనాలున్నాయి. పాపులర్ జాతీయ మీడియా కథనం ప్రకారం.. ఆడియో హక్కులు 27 కోట్ల రూపాయలకు అమ్ముడయ్యాయని తెలిసింది. ఇది ఇటీవలి కాలంలో తెలుగు చిత్రానికి అత్యధికం. పుష్ప: ది రూల్- తర్వాత ఆడియో హక్కుల్లో దేవర రెండవ స్థానంలో ఉంది. పుష్ప 1 మ్యూజిక్ ఆల్బమ్ ప్రపంచవ్యాప్తంగా సంచలనంగా మారిన క్రమంలో సంగీత హక్కులు రూ. 45 కోట్లకు అమ్ముడయ్యాయి. ఇప్పుడు పుష్ప 2 కోసం భారీ మొత్తాలను కోట్ చేసేందుకు ఆస్కారం ఉందని తెలిసింది. ఇక యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటిస్తున్న దేవర చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కించి రిలీజ్ కి తేనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం తర్వాత తారక్ కేజీఎఫ్ ప్రశాంత్ నీల్ తో భారీ పాన్ ఇండియా సినిమాలో నటించనున్నారు.




# గేమ్ చేంజర్.. జరగండి కోసం కొన్నాళ్లు ఆగండి..!



మెగా పవర్ స్టార్ రాం చరణ్ స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్ లో భారీ బడ్జెట్ తో తారాస్థాయి అంచనాలతో వస్తున్న సినిమా గేమ్ చేంజర్. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్ గా రిలీజ్ ప్లాన్ చేస్తున్న ఈ సినిమా నుంచి మొదటి సాంగ్ జరగండి దీపావళి కానుకగా రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సాంగ్ ను రిలీజ్ చేయడం కుదరట్లేదని మేకర్స్ ప్రకటించారు. గేమ్ చేంజర్ సినిమా నుంచి జరగండి సాంగ్ రిలీజ్ చేయాల్సి ఉన్నా కొన్ని కారణాల వల్ల అది వాయిదా పడుతుందని ఎస్.వి.సి బ్యానర్ ప్రకటించింది. అయితే సినిమా అంతటా మీకు బెస్ట్ అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రకటనలో రాసుకొచ్చారు. చరణ్ ఫ్యాన్ అండ్ శంకర్ ఫ్యాన్స్ ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. సాంగ్ రిలీజ్ కొత్త డేట్ ని త్వరలో ప్రకటిస్తామని అన్నారు. గేమ్ చేంజర్ సినిమా కు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. రెహమాన్ కాకుండా శంకర్ మొదటిసారి వేరే మ్యూజిక్ డైరెక్టర్ తో పని చేస్తున్నారు. ఈ సినిమా సాంగ్స్ విషయంలో మేకర్స్ పెద్ద ప్లానింగ్ లో ఉన్నారని తెలుస్తుంది. శంకర్ సినిమాల్లో సాంగ్స్ సంథింగ్ స్పెషల్ గా ఉంటాయి. జరగండి సినిమాలో కూడా అదే రేంజ్ లో సాంగ్స్ ఉంటాయని తెలుస్తుంది. స్టార్ సినిమా ప్రతి అప్డేట్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఈగర్ గా వెయిట్ చేస్తుంటారు. గేమ్ చేంజర్ సినిమా నుంచి ఈ దీపావళికి ఫస్ట్ సింగిల్ వచ్చేస్తుందని ఫిక్స్ అయ్యారు. కానీ మళ్లీ మెగా ఫ్యాన్స్ కి నిరాశ తప్పలేదు. గేమ్ చేంజర్ విషయంలో ఒకటి కాదు దాదాపు ఇలా రెండు సార్లు సాంగ్ రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది.

దిల్ రాజు గేమ్ చేంజర్ సినిమా విషయంలో ప్లానింగ్ ఎలా ఉందో తెలియదు కానీ ఇలా సాంగ్స్ రిలీజ్ పోస్ట్ పోన్ అవడం మాత్రం ఫ్యాన్స్ ని చాలా డిజప్పాయింట్ చేస్తుంది. గేమ్ చేంజర్ సినిమాలో చరణ్ సరసన కియరా అద్వాని హీరోయిన్ గా నటిస్తుంది. సినిమాలో శ్రీకాంత్, సునీల్, ప్రభు ఇంకా చాలా పెద్ద క్యాస్టింగ్ ఉంది. 2024 సమ్మర్ టార్గెట్ తో ఈ సినిమా వస్తుందని తెలుస్తుంది.



# పవర్ స్టార్.. ఇది జపాన్ వాడకం



కార్తి హీరోగా రాజు మురుగన్ దర్శకత్వంలో తెరకెక్కి ప్రేక్షకుల ముందుకి వచ్చిన చిత్రం జపాన్. ఈ మూవీలో కార్తి వన్ మెన్ షో ప్రేక్షకులకి కనెక్ట్ అయిన కూడా బలమైన కథ, కథనం లేకపోవడంతో ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. ప్రస్తుతానికి ఎవరేజ్ టాక్ తో నడుస్తోంది. మూవీలో అనూ ఇమ్మాన్యుయేల్ హీరోయిన్ గా నటించింది. సినిమాలో కూడా ఆమె స్టార్ హీరోయిన్ పాత్రలోనే నటించడం విశేషం. ఇది మూవీకి కొంతగా ఆకర్షణీయంగా అనిపించింది. సినిమా టాక్ సంగతి ఎలా ఉన్న పవన్ కళ్యాణ్ అభిమానులు అయితే జపాన్ సినిమాని భాగా ఆస్వాదించారు అనే చెప్పాలి. సినిమాలో పవన్ కళ్యాణ్ ప్రస్తావన ఏకంగా నాలుగు సార్లు ఉంటుంది. డబ్బింగ్ సినిమాలలో ఈ మధ్యకాలంలో పవన్ కళ్యాణ్ రిఫరెన్స్ ఎక్కువగా వాడుకుంటున్నారు. స్ట్రైట్ సినిమాలతో పాటు, తమిళ్ డబ్బింగ్ లలో కూడా ఈ తరహా ప్రయోగాలు చేస్తూ అభిమానులని ఎట్రాక్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. విశాల్ మార్క్ అంటోనీ మూవీలో ఓ సీన్ లో పవన్ కళ్యాణ్ పేరు ఉపయోగించుకున్నారు. దానికి ఫ్యాన్స్ నుంచి గట్టిగా విజిల్స్ పడ్డాయి. జపాన్ సినిమాలో అనూ ఇమ్మాన్యుయేల్ సంజు అనే సినిమా హీరోయిన్ పాత్రలో నటించింది. ఆమె అజ్ఞాతవాసి సినిమాలో నటించినట్లు మూవీలో ఒక పోస్టర్ లో చూపిస్తారు. అలాగే అనూ ఇమ్మాన్యుయేల్ తో కూడా పవన్ కళ్యాణ్ గురించి డైలాగ్స్ చెప్పించారు. ఈ మూవీకి తెలుగులో రాకేందు మౌళి డైలాగ్స్ రాసారు. అతను ఫ్యాన్స్ ని దృష్టిలో ఉంచుకొని ఇలా డైలాగ్స్ సందర్భానుసారంగా పెట్టినట్లు తెలుస్తోంది. సినిమాలో పవన్ కళ్యాణ్ పేరు వినిపించినపుడు, అలాగే అజ్ఞాతవాసి పోస్టర్ చూపించినపుడు ఫ్యాన్స్ విజిల్స్ తో సందడి చేశాడు. సోషల్ మీడియాలో కూడా వీటికి సంబంధించిన క్లిప్స్ షేర్ చేస్తూ అనూ ఇమ్మాన్యుయేల్ కి థాంక్స్ చెబుతున్నారు. అయితే పవన్ కళ్యాణ్ రిఫరెన్స్ సినిమాకి ఫ్యాన్స్ ని రప్పించడం వరకు భాగానే ఉంటుంది కాని కథలో దమ్ము లేకపోతే లాంగ్ రన్ లో నిలబడటం కష్టం అని చెప్పాలి. తమిళనాట పర్వాలేదనే టాక్ జపాన్ మూవీ తెచ్చుకుంది. తెలుగులో అయితే కొంత డివైడ్ టాక్ వినిపిస్తోంది. ఈ వీకెండ్ పూర్తయితే సినిమా రిజల్ట్ ఎలా ఉంటుందనేది తెలిసిపోనుంది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.